తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
01 మార్చి 2026
పేజీలు : 12
Follow :



# పది పరీక్షల తీరు మారేనా.. ?

- మంచి విద్యార్థులకు అన్యాయం....
- మాస్ కాపీయింగ్ కు పూర్తి సహకారం...
- పరీక్ష కోసం ప్రవేట్ పాఠశాలల వసూళ్ల పర్వం....
- అధికారుల పర్యవేక్షణ నిల్...




నారాయణఖేడ్ (జనం సాక్షి) మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలను ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని సజావిగా నిర్వహిస్తారా లేదా తూతూ మంత్రంగా మాస్ కాపీయింగ్ కు పెద్ద పీట వేస్తారా అని పలువురు విద్యావంతులు, నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలుగుసగుసలాడుకుంటున్నారు. గడచిన కొనేళ్లుగా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలో వివిధ సెంటర్లో పదవ తరగతి పరీక్షలు ఇష్టారాజ్యంగా కొనసాగిస్తూ, మాస్ కాపీయింగ్ పాల్పడుతున్నారు. దీనివల్ల బాగా చదివే విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. ఇందుకు స్వయంగా కొందరు అధికారులు,మరి కొందరు టీచర్లే వత్తాసు పలకడం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తోంది.

**మనీ మేనేజ్మెంట్ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు....**

పదో తరగతి పరీక్షలు రాస్తున్న ఒక్కొక్క స్టూడెంట్ దగ్గర నుండి కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఒక స్టూడెంట్ వద్ద నాలుగు నుంచి ఐదువేల రూపాయలు వసూలు చేసి, ఉన్నతాధికారులతో కుమ్మక్కై మేమే దగ్గరుండి అన్ని పరీక్షల్ని బాగా రాయిస్తామని చెప్పి వసుళ్ల పర్వానికి నాంది పలుకుతున్నారు. ఇదే అదునుగా భావించి ప్రభుత్వ టీచర్లు సహకరించి వాళ్ళ పిల్లల్ని కూడా పరీక్షలు బాగా రాయించాలని చూస్తున్నారు.

**పరీక్ష కంటే ముందే పేపర్లు బయటకు....**

**పదో తరగతి పరీక్షలను ప్రభుత్వం** ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నప్పటికీ పరీక్ష ప్రారంభం కాకముందుకే పరీక్ష పేపర్లు బయటకు వచ్చిన సంఘటనలు ఉన్నాయి. ఎగ్జామ్స్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహించి అక్కడికి ఎవ్వరు రాకుండా చూడాల్సినటువంటి అధికారులు చేతులెత్తేయడంతో వివిధ పరీక్ష సెంటర్ల బయట కూరగాయ మార్కెట్లను తలపిస్తున్నాయి.

-పదిలో 100 శాతం ఇంటర్లో 30 శాతం....

పదో తరగతి పరీక్షల్లో 100% పర్సంటేజ్ సాధించిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎగ్జాంలో కనీసం పాస్ గాని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. సబ్జెక్టు మీద సరైన అవగాహన లేకపోగా మాస్ కాఫింగు పాల్పడి 10 వ తరగతి ఎట్లాగో పాస్ చేయించిన మాస్టారు ఇంటర్మీడియట్ లో ఏమి చేయలేక చేతులు ఎత్తడంతో చదవడం మర్చిపోయిన స్టూడెంట్స్ నానా అవస్థలు పడుతున్నారు.

**విద్యావ్యవస్థను బాగుపరచండి.....**

కనీసం ఈసారి నిర్వహించే ఎగ్జామ్స్ లోనైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు సరైన చర్యలు తీసుకొని మాస్ కాపీయింగ్ లేకుండా ఎగ్జామ్స్ సజావుగా నిర్వహించి మిగతా7లో

# రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు

- మాజీ మున్సిపల్ మల్లిఖార్జున్ గౌడ్ అరెస్ట్ అప్రజాస్వామికం
- మాజీ డిప్యూటీ స్పీకర్, యం. పద్మదేవేందర్ రెడ్డి





మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడి అక్రమ కేసులు పెడితే భయపడేది లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చివరికి న్యాయస్థానంలో న్యాయమే గెలిచింది అని అన్నారు. మెదక్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పైపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల మద్దతు బిఆర్ఎస్ పార్టీకి ఉందని రాజకీయంగా ఎదుర్కోలేకనే పోలీసులను అడ్డము పెట్టుకొని ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడి అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. మల్లికార్జున గౌడ్ ని రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటివి కక్ష సాధింపు చర్యలకు పూనుకొని ఎన్నో కొత్త కేసులు పెట్టి శనివారం ఉదయం వాళ్ళ ఇంటికి వెళ్లి వాళ్ళ అమ్మను, భార్యను పిల్లలను పోలీసులు భయభ్రాంతులకు గురిచేసి మల్లికార్జున గౌడ్ ను అక్రమంగా అరెస్టు చేసి మెదక్ రూరల్ పోలీసు స్టేషన్ కు తరలించడంపై పోలీసులపై మండిపడ్డారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ కార్యకర్తలు కంటే ఎక్కువగా పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయవాది బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు వాళ్ళు కాంగ్రెస్ నాయకుల్లాగా ప్రవర్తిస్తున్నారని మిగతా2లో

# గ్రామస్తుల ఐక్యత స్ఫూర్తిదాయకం

- రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి
- మద్వార్ లో కళ్యాణమండపానికి భూమి పూజ



మక్తల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) మక్తల్ మండలంలోని మద్వార్ గ్రామస్తుల ఐక్యత ఇతర గ్రామాలకు పూర్తిదాయకమని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. గ్రామస్తులంతా కలిసి సొంతంగా 70 లక్షల రూపాయల వ్యయంతో కళ్యాణ మంటప నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామస్తులను ప్రత్యేకంగా అభినందించారు. మహాద్వార్ గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి శ్రీ గట్టు తిమ్మప్ప స్వామి దేవాలయం వద్ద నిర్మించనున్న కళ్యాణమండప నిర్మాణానికి వేదమంత్రోశ్చరణల మధ్య గ్రామ సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ చేసి లోపలి పేజీల్లో..



## పూర్వపు కలెక్టర్ రాహుల్ రాజ్‌కు ఘనంగా వీడ్కోలు

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (జనం సాక్షి ): మెదక్ జిల్లా పూర్వపు కలెక్టర్ రాహుల్ రాజ్ కు జిల్లాలోని ఉద్యోగులు, ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. పూలమాలలు శాలువాలు వివిధ జ్ఞాపకాలతో కలెక్టర్ తో పనిచేసిన కాలాన్ని గుర్తుకు చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ విద్య వైద్యంలో జిల్లాలో సమూల మార్పులు తీసుకొచ్చారని పలువురు జిల్లా అధికారులు పునరుద్ఘాటించారు. విద్య, వైద్యం ప్రధానోజెండాగా కలెక్టర్ రాహుల్ రాజ్ రెండు సంవత్సరాల కాలం బిజీ బిజీగా గడిచిపోయిందని పలువురు తెలిపారు. ప్రజలకు ఉద్యోగులకు పలు సలహాలు సూచనలు ఇస్తూ మార్గదర్శకులుగా ఏ చిన్న సమస్యనైనా అలవోకగా పరిష్కరించి పలువురి మన్ననలు మిగతా10లో

# బగ్గిల వాహనాల పోటీలకు సై

- నేడు బివిఆర్ఐటిలో బగ్గిల వాహనాల ఫైనల్ రేసింగ్ పోటీలు
- ఉత్కంఠ భరితంగా సాగిన బగ్గిల పోటీ పరీక్షలు



జనం సాక్షి ఫిబ్రవరి 28 నర్సాపూర్ నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న మెకానికల్ బాజా సే ఇండియా 2026 మూడవరోజు శనివారం వివిధ విభాగాల్లో పోటీ పరీక్షలు ఉత్కంఠభరితంగా కొనసాగాయని, ఎం బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, తెలిపారు.

మూడోవ రోజు ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను టెక్నికల్ ఇన్స్పెక్షన్ , బ్రేక్ టెస్ట్ ప్రక్రియలతో సాగింది. వాహనాలు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్నదాన్ని కఠినంగా పరిశీలించారు. డైనమిక్ ఈవెంట్స్ లో యాక్సిలరేషన్, స్లెడ్ పుల్, మాన్యువరబిలిటీ , స్పెషాలిటీ ఈవెంట్స్ ప్రధానంగా సాగాయి. సాయంత్రం వరకు 42 వాహనాలు టెక్నికల్ ఇన్స్పెక్షన్ విజయవంతంగా మిగతా9లో



## పంచాయితీల్లో పారదర్శక పాలన అందించాలి

– ఎంపీడీఓ విజయలక్ష్మి

కృష్ణ, ఫిబ్రవరి 28 (జనం సాక్షి): గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు పంచాయితీల్లో పారదర్శక పాలన అందించాలని కృష్ణ ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం కృష్ణ రైతు వేదికలో శిక్షణ పొందిన వార్డు సభ్యులకు ధృవీకరణ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ రెడ్డి, బుచ్చరెడ్డి, రమేష్, భూషణ్, వీరన్న, రామకృరెడ్డి పాల్గొన్నారు.

## మేడికొండలో వీధిలైట్ల ఏర్పాటు : సర్పంచ్ లైజమ్మ.




ఐజ జనం సాక్షి: ఐజ మండలంలోని మేడికొండ గ్రామంలో, గ్రామ అభివృద్ధి తదితర అంశాలు, నిరంతర పర్యవేక్షణలో భాగంగా సర్పంచ్ లైజమ్మ, వీధిలైట్ల ఏర్పాటును పరివేక్షించారు. గ్రామంలో అన్ని వార్డులలో కొత్త వీధి లైట్లు ఏర్పాటు ప్రక్రియను పర్యవేక్షించారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి సర్పంచ్ లైజమ్మ గ్రామంలోని పలు వీధుల్లో కొత్త వీధి లైట్లు ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో ప్రజలు ఎదుర్కొంటున్న చీకటి సమస్యను గుర్తించిన సర్పంచ్ వెంటనే చర్యలు తీసుకుని ఎల్ఈడి వీధి లైట్లను అమర్చించారు. దీంతో గ్రామంలో రాత్రిపూట రాకపోకలు సులభమవడంతో పాటు భద్రత కూడా మెరుగుపడింది. గ్రామస్థులు నూతన సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాన ని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు.

## రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు

ఆరోపించారు. తెల్లవారుజామున మల్లికార్జున్ గౌడ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురి చేసి ఎక్కడి తీసుకెళ్తున్నారో కూడా చెప్పకుండా అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చెప్పిన వారి పైన పోలీసులు కేసులు పెడుతూ ఇష్టరీతిగా ప్రవర్తించడం దారుణం అన్నారు. హై కోర్ట్ స్టే ఇచ్చిన వ్యక్తులను అరెస్ట్ చేయరాదు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ఉన్నప్పటికీ, పోలీసులు అత్యుత్సాహం చూయించి అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే చెప్పనా మాటలు విని మల్లికార్జున్ గౌడ్‌ను అరెస్ట్ చేశారు. దానికి తగిన మూల్యం భవిష్యత్తులో పోలీసులు చెలించక తప్పదాని హెచ్చరించారు. రాజకీయ ఒత్తిడిలకు లోనైచట్టాన్ని అతిక్రమించి కేసులు పెడితే పోలీసుల బాధ్యులవుతారని అన్నారు. ఈ విషయంలో హెచ్ఆర్సీకి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు న్యాయస్థానానికి వెళ్తామన్నారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆరేళ్ళ మల్లిఖార్జున్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వేలువడినప్పటి నుంచి నేటి వరకు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే కుట్రపన్ని అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. మల్లిఖార్జున్ గౌడ్ పై నమోదు అయిన కేసును సీనియర్ న్యాయవాధులు మాదవరెడ్డి దేవేందర్ రెడ్డి, జీవన్ రావు, మాయ వెంకటేశం, ప్రశాంత్, చిరంజీవి, సుధాకర్, ఇప్ప సాయి కుమార్, మల్లారి రాకేశ్ లు మల్లిఖార్జున్ గౌడ్ తరుపున న్యాయస్థానంకు వాదనలు వినిపించడం జరిగింది. అనంతరం మల్లిఖార్జున్ గౌడ్ కు బెయిల్ మంజూరు చేశారు. ఈ సందర్బంగా మెదక్ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోర్టు వద్దకు చేరుకొని మల్లికార్జున్ గౌడ్ కు మద్దతుగా నిలిచారు. మల్లికార్జున్ గౌడ్ బెయిల్ మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేశారు.

## మేడికొండ గ్రామ సర్పంచ్‌లి లైజమ్మ ఆధ్వర్యంలో కొత్త వీధి లైట్లు ఏర్పాటు



అలంపూర్ ఫిబ్రవరి28(జనం సాక్షి)
ఐజ మండల పరిధిలో మేడికొండ గ్రామ లో, శనివారం అభివృద్ధికి కట్టుబడి సర్పంచ్ లైజమ్మ గ్రామంలోని పలు వీధుల్లో కొత్త వీధి లైట్లు ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో ప్రజలు ఎదుర్కొంటున్న చీకటి సమస్యను గుర్తించిన సర్పంచ్ వెంటనే చర్యలు తీసుకుని ఎల్ఈడి వీధి లైట్లను అమర్చించారు. దీంతో గ్రామంలో రాత్రిపూట రాకపోకలు సులభమవడంతో పాటు భద్రత కూడా మెరుగుపడింది. గ్రామస్థులు నూతన సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు



వీపనగండ్ల, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగ వ్యవహారించడము ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్రలు నిర్వహిస్తూ భాధ్యతలు నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామ సర్పంచ్ పలుస రామన్ గౌడ్, ఉపసర్పంచ్ రాంబాబు పాఠశాలను సంధర్షించి విద్యార్థుల భోధనను పరిశిలించి అభినందించారు. సర్పంచ్ పలుస రామన్ గౌడ్ మట్లాడుతూ ఇలాంటి కార్యక్రమములు విద్యార్థితులకు నిర్వహించడము వలన విద్యార్థులు భవిషతులో చక్కని లక్ష్యాలు నిర్ధారించుకొని, ఆత్మవిశ్వాసంతో వారి ఎదుగుదలకు చాలా ఉపయోగపడతాయని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు కలెక్టర్ అమ్ములు, డిఇఓ నిహారిక, డిప్యూటీ డిఇఓ నందిని, ఎంఈఓ. పూజ, ప్రధానోపాధ్యాయులు చరణ్, ఛాత్రోపాధ్యాయులుగా మొత్తం 31 విద్యార్థులు వివిధ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఏఏపిసి చైర్మన్ కళావతమ్మ, సిఆర్‌పి నాగరాజు, ఉపాధ్యాయులు మోహన్, హుస్సేన్ జీ, శివరాములు, వెంకటస్వామి, అర్జున్ నాయక్, నాగరాజు, రమేష్, వెంకటరమణ, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**బిపిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు వై జనార్ధన్ రెడ్డి**

కృష్ణ, ఫిబ్రవరి 28 (జనం సాక్షి ): సైన్స్‌లో విద్యార్థులు శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై జనార్ధన్ రెడ్డి అన్నారు. కృష్ణ మండలం మండలంలోని శ్రీ జ్ఞాన సంగ మ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ ఎఫెక్ట్ కనుకోవడం ద్వారా భౌతిక శాస్త్రం లో 1930 లో నోబెల్ పురస్కారం అందుకున్నారనీ అన్నారు. సైన్స్ రంగంలో నోబెల్ బహుమతి అందు కున్న ఆసియాలో మొదటి వ్యక్తి రామానుజన్ అన్నారు. కాంతి ఒక పారదర్శక పదార్థం గుండా ప్రయాణించినప్పుడు విక్షేపణం చెంది దాని తరంగ ధైర్యం మరదని రామన్ ఎఫెక్టు అంటారనీ అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో శ్రీ పంచమ సిద్దిలింగేశ్వర స్వామి మాట్లా డుతూ విద్యార్థులు బాగా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి కి ఎదగాలని ఆకాక్షించారు. విద్యార్థి అనుకుంటే ఏదైనా సాధిస్తారనీ మండల విద్యాధికారి నిజాముద్దీన్ అన్నారు. రాబోయే రోజుల్లో బాగా చదివి గొప్ప డాక్టర్లు ఇంజనీరు కావాలని అన్నారు అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్, మాథెమాటిక్స్ మోడల్స్ ను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో మల్లారెడ్డి రాయచూరు అగ్రికల్చర్ సభ్యులు, పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్, ప్రిన్సిపాల్ షీలా మంజునాథ్ ,కృష్ణా ఉప సర్పంచ్ రెస్మ, హిందూపూర్ సర్పంచ్ అశ్విని మహేష్, మలికార్జున అనిల్ స్వాతి మేడం ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన పెంచుకోవాలి




ఐజ జనం సాక్షి : ఐజ మండలం, చిన్న తాండ్ర పాడు గ్రామం లో ప్రకృతి వ్యవసాయం పై అవగాహనా సదస్సును ఐజ మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో ఉన్న అందరూ రైతులు హాజరై, తమ అభిప్రాయాలను తెలిపారు.
ఏవో జనార్ధన్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, భారతదేశ వ్యవసాయ ఆధారిత దేశంగా ఉన్నదని, ప్రకృతి వ్యవసాయం మానవాళికి ఎంతో మంచిదని, మందుల పిచికారి తదితర ఎక్కువ ఖర్చులను తగ్గించుకోవచ్చని, నిరంతరం రైతులు దీని పట్ల అవగాహన పెంచుకునే ఆచరించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గ్రామ సర్పంచ్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ తను ఒక రైతుగా ఈ ప్రకృతి వ్యవసాయం పట్ల, ఆసక్తిగా మరియు అవగాహన పెంచుకుంటానని, అందరూ పాటించి పంటలను ఎక్కువ దిగుబడులు సాధించాలని ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ గౌడ్ అన్నారు.
కార్యక్రమంలో ఆత్మ ఆఫీసర్, శ్రీ కాంత్, , నికిత, ఫార్మర్ ప్రొడ్యూసర్ , చైర్మన్ సుధాకర్ గౌడ్, సీఈఓ వినీత్, వీరబాబు, ప్రకృతి వ్యవసాయం పండించే రైతు లు నాగేశ్వరావు, శ్రీను కృషి సఖీ సత్యమ్మ మరియు గ్రామ రైతు లు పాల్గొన్నారు.

## మార్చి 3 న హోలీ పండగ



మక్తల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) మార్చి 3 న హోలీ పండగ జరుపుకొవాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ నాయకులు సూచించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ బజరంగ్ దళ్ కో-కన్వీనర్ భీమేష్ మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ రాష్ట్ర పిలుపు మేరకు మార్చి 2 సోమవారం పున్నమ కామదహనం నిర్వహించాలని, మార్చి 3 మంగళవారం హోలీ పండుగ జరుపుకోవాలని సూచించారు. చంద్రగ్రహణం ప్రభవం ఉంటుంది కాబట్టి గ్రహణం కంటే ముందే హోళి పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ కార్యదర్శి మల్లికార్జున్ రావు, బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్, సహ సంయోజక్ శివ, గోరక్ష సంయోజక్ అనిల్, లింగం, శ్రీను, మనికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కందూరు శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**శ్రీరామనవమి వరకు కొనసాగనున్న జాతర**

**లిఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ సభ్యులులి**

అడ్డాకుల ఫిబ్రవరి 28, (జనం సాక్షి) మండలంలోని కందూర్ గ్రామంలో వెలిసిన దక్షిణ కాశీగా పిలువబడే శ్రీ రామ లింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనవి మార్చి 27న శ్రీరామ నవమి కొరకు జాతర కొనసాగనున్నది. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఎంతో పవిత్రమైన కల్పవృక్షాలు (కదంబ) కాశీలో, ఇక్కడ మాత్రమే ఉన్నాయని పురాణాలు చెబుతున్నాయి. ఈ కల్పవృక్షాల కింద భోజనాలు చేసి నిద్రిస్తే కోరిన కోర్కెలు, గ్రహ బాధలు, రోగాల నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల విశ్వాసం. పాలమూరు జిల్లా దేవాలయాల అనుగ్రంథం లో రామలింగేశ్వర స్వామి ప్రసిద్ధి వర్ణించబడిన ది. పూర్వం తంబలి వంశానికి చెందిన ఒక మహిళ గట్టు (కొండ) మీద వెలసిన శ్రీ రామ లింగేశ్వరుని ప్రతిదినం దర్శించుకునేందుకు వెళ్లేది. ఆమె కాలక్రమేణా



గర్భవతి కావడం.. రానురాను ఆమె నిండుచులాలు కావడంతో ప్రతీదినం స్వామివారిని దర్శించుకోలేకపోయింది. ఓ స్వామి నేను గట్టు ఎక్కి ప్రతి దినం మిమ్మల్ని దర్శించుకోవడం సాధ్యం కావడంలేదు. మళ్లీ ఎంతకాలానికి మిమ్మల్ని సేవించుకుంటానో అని బాధతో స్వామివారిని వేడుకుంది. ఆ మాటలు విన్న రామలింగేశ్వరుడు వెంటనే ఆమె భక్తికి పరవశుడై ప్రత్యక్షమై నీవు రాలేకుంటే నేనే నీ వెంబడి వస్తాను. కానీ, నీవు వెనుదిరిగి చూడకుండా కొండ దిగి నీ చేతనైనంత దూరము వెళ్లి నిలువు అని చెప్పాడు. ఆమె వెంబడి రతారూడుడై బయలుదేరినాడు. కొంత దూరము దిగిన తరువాత భయంకరమైన గంటల, రథ చక్రాల శబ్దానికి భయపడి ఆమె తిరిగి వెనుకకు చూడడంతో రథ చక్రాలే విరిగి ఒకటి స్వామి వారి పీఠంగా ఏర్పడింది. రెండోది స్వామివారి కోనేరులో నిక్షిప్తమైనది. వడ్డెమానుకు చెందిన తైలప్పరాజు కూతురు వసుంధర అనంతరము 11వ శతాబ్దములో కాకతీయ వంశానికి చెంది న ప్రతాపరుద్రుని కాలంలో దేవాలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెప్తోంది.

4న గవ్యాప్తం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, వృషభవాహన సేవ

5న రుద్రహోమం, మహాపూర్ణాహుతి, త్రిశులస్నానంతో బ్రహ్మోత్స వాలు ముగుస్తాయి.

మరుసటి రోజు నుంచి మొదలయ్యే జాతర మార్చి 27 శ్రీరామనవమి రోజున ముగుస్తుంది.

# నేడే సంకిరెడ్డి పల్లెలో సర్దార్ పాపన్న విగ్రహ ఆవిష్కరణ

**భారీగా గౌడ సోదరులు తరలిరావాలి**

**దామోదర్ గౌడ్ నాయకత్వంలో జిల్లాలో ఏకైక విగ్రహం**

**వనపర్తి గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ పిలుపు**

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 28 జనం సాక్షి. వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండలం పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామంలో నేడే మార్చి 1న బహుజన చక్రవర్తి గౌడ సోదరుల ఆరాధ్య దైవం చరిత్ర తిరగరాసిన గొప్ప మహానీయుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్



తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఏకైక బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ ఆ గ్రామానికి చెందిన దామోదర్ గౌడ్ విగ్రహ దాతగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లాలోని గౌడ సోదరులు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి అనేకమంది అతిరథ మహారథులు గౌడ సంఘంలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర స్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ప్రతి ఒక్క బహుజన సోదరులు గౌడ సోదరులు ఈ కార్యక్రమానికి విధిగా బాధ్యతగా హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చత్రపతి శివాజీ లాంటి మహానీయుడు గౌడ కుటుంబంలో జన్మించడం గౌడ సోదరులకు భావితరాలకు బాసటగా సర్దార్ పాపన్న నిలిచిన సంగతి ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని గౌడ ప్రజాప్రతినిధులు అధికారులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ గౌడ సోదరులను చైతన్యం చేయడం తో పాటు ఆయన ఆశలను ఆదేశాలను తూచా తప్పకుండా తప్పకుండా ప్రతి ఒక్క గౌడు పాటించాలని బండారు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక గౌడు పుట్టిన ఊరు కన్నతల్లిని మరవకుండా సర్దార్ సర్వాయి పాపన్న జ్ఞాపకాలను దృష్టిలో పెట్టుకొని మహనీయుని విగ్రహాలను ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో ప్రతి పట్టణాలలో ఊరువాడ తేడా లేకుండా ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన గౌడ సోదరులకు పిలుపునిచ్చారు. సంకిరెడ్డిపల్లి గ్రామంలో జి, దామోదర్ గౌడ్ చేసిన కృషిని ఆయన అభినందించారు. సర్దార్ పాపన్న చరిత్ర దేశంలో ప్రపంచంలో ప్రతి ఒక్కరికి సర్వం తెలిసినప్పటికీ ఆయన సిద్ధాంతాలను ఆశయాలను నిర్వీర్యం చేస్తూ మరచిపోతున్నారని అలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసి చిరస్మరణీయంగా గుర్తుపెట్టుకునే విధంగా ప్రతి గ్రామ బహుజనలు గౌడ సోదరులు ముందుకు రావాలని బండారు శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# గ్రామస్తుల ఐక్యత స్ఫూర్తిదాయకం

పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన మద్వార్ శ్రీ గట్టు తిమ్మప్ప దేవాలయం వద్ద ప్రతి ఏటా వందలాది కళ్యాణాలు జరుగుతుంటాయని సరైన వసతి లేకపోవడం వల్ల ప్రజలు పెళ్లిళ్ల సమయంలో ఇబ్బందులు పడేవారని అన్నారు. అందుకే అందరి సౌకర్యం కోసం దేవాలయం వద్ద కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.70 లక్షలు స్థానికులు సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సొంతంగా కళ్యాణ మంతపం నిర్మాణానికి పూనుకున్న గ్రామస్తులను మంత్రి అభినందించారు. అలాగే గ్రామ ప్రజలు గ్రామం నుండి గుట్ట వరకు సిసి రోడ్ కోరగా వచ్చే సంవత్సరం శ్రీ గట్టు తిమ్మప్ప బ్రహ్మోత్సవాల వరకు సీసీ రోడ్డు నిర్మించి ఆ రోడ్డుపైనే నేను వస్తానని హామీ ఇచ్చారు. ఇతర దేవాలయ అభివృద్ధి కొరకు తనవంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. శ్రీ గట్టు తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని దేవాదాశాఖ ఆధీనంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి గుర్తు చేశారు. గ్రామస్తులంతా కలిసి ఎండోమెంట్లో విలీనం చేయగలిగితే అభివృద్ధి పనులు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అందరు కలిసి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకొని ఆలయాన్ని దేవాదాయశాఖ అధీనంలోకి తీసుకురావాలని అన్నారు. గ్రామస్తు ల పనితీరు ఎంతో అభినందనీయమే కాకుండా ఇతర ప్రాంతాల వారికి స్ఫూర్తి దయకంగా నిలుస్తుందని చెప్పడంలో ఎంత మాత్రం అతిషయోక్తి లేదని మంత్రి పేర్కొన్నారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసే కన్నా ప్రజలు ఎక్కడికక్కడ తమవంతుగా మంచి నిర్ణయాలు తీసుకొని ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి సూచించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్, నాయకులు రాజేశ్వర్ రావు, సంతోష్ రెడ్డి, బి. శంకర్, గాళ్ళ రాములు, బిచ్చలి నరసింహులు, ఆర్ఎంపీ రామకృష్ణ, బట నరసింహ, ఉపసర్పంచ్ శివాని శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష సామాగ్రి అందజేత ..

పాపన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : పొడ్చన్ పల్లి ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. 2003 – 04 లో చదివిన పూర్వ విద్యార్థులు సంతోష్ రెడ్డి, దుర్గారెడ్డి, వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పదవ, వివిధ తరగతికి చెందిన సుమారు 160 మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ లు, ప్యాడ్లు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు మాధవ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకయ్య, నాయకులు రజనీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## నాగర్ కర్నూల్ ఎంఈఓగా కురుమయ్య

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ మండల విద్యాధికారిగా సీనియర్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ డి. కురుమయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో సీనియర్ హెడ్‌మాస్టర్లకు ఎంఈఓ బాధ్యతలు ఇవ్వాలనే నిబంధనల ప్రకారం కురుమయ్యకు నియామక పత్రాలను డీఈఓ రమేష్ కుమార్ అందజేశారు. గతంలో ఎంఈఓగా పనిచేసిన భాస్కర్ రెడ్డి, కురుమయ్య కంటే జూనియర్ కావడంతో ఆయనను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కురుమయ్యకు అభినందనలు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను బలోపేతం చేయడానికి పాఠశాలల పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగిస్తానని నూతన మండల విద్యాధికారి కురుమయ్య ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, ఇతర ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.







## కళ్యాణమండపానికి భూమి పూజ



మక్తల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)

మక్తల్ మండలంలోని మహద్వార్ గ్రామంలో నూతన కళ్యాణ మండపం నిర్మాణానికి రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి భూమి పూజ చేశారు. శనివారం వేద పండితుల మంత్రోశ్చరథల మధ్య గ్రామ సర్పంచ్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి తో కలిసి మహాద్వార్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గట్టు తిమ్మప్ప దేవాలయం సమీపంలో కళ్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన మహాద్వార్ గట్టు తిమ్మప్ప దేవాలయం వద్ద ప్రతి ఏటా వందలాది కళ్యాణాల జరుగుతుంటాయని సరైన వసతి లేకపోవడం వల్ల ప్రజలు పెళ్లిళ్ల సమయంలో ఇబ్బందులు పడేవారని అన్నారు. అందుకే అందరి సౌకర్యం కోసం దేవాలయం వద్ద కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి శంకర్, మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి .గణేష్ కుమార్, నాయకులు రాజేశ్వర్ రావు ,గాళ్ళ రాములు, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సన్మానం

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 28 : చేర్యాల మండల బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మీస పార్వతి ఆధ్వర్యంలో చేర్యాల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జీ. అపూర్వ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సతరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో మహిళ నాయకురాలు వీరమణి, జయలక్ష్మి,సూర్య, మనెమ్మ, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

అడ్డాకుల ఫిబ్రవరి 28, (జనం సాక్షి)
పీ ఎం శ్రీ ఉన్నత పాఠశాల అడ్డాకుల మండల కేంద్రంలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా వి పూజిత, డిప్యూటీ కలెక్టర్‌గా డి భాగ్యశ్రీ, ఆర్జేడిగా నీరజ, డిఈఓగా ఎస్ పల్లవి, డిప్యూటీ డీఈవోగా ఆమ్రిన్, ఎంఈఓగా టీ నందిని, ప్రధానోపాధ్యాయురాలుగా రహేళ, ఆర్డీవోగా జయవంత్, ఎమ్మార్వోగా ఎన్ అర్చన, ఎంపీడీవోగా కె నికిత, పీడిలుగా యస్వంత్, గణేష్, హేమలత మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా నిర్వహణ బాధ్యతలు నిర్వహించారు. బోధన అంశంలో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు పాఠశాలషప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయ బృందం బహుమతులను అందజేశారు.

## తోటి స్నేహితుని కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు

నంగునూరు, ఫిబ్రవరి 28, (జనం సాక్షి)
తమతో కలిసి చదువుకుని చనిపోయిన తోటి విద్యార్థి కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. తమకు తోచిన ఆర్థిక సాయం చేసి ఆత్మీయ స్నేహితుడికి నివాళులు అర్పించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు



మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గుండా రజనీకర్ మూడు రోజుల కిందట అనారోగ్యంతో మరణించారు. గుండా రాజుతో కలిసి నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదువుకున్న తోటి విద్యార్థులు శుక్రవారం గుండా రజనీకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. రజనీకర్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని తక్షణ సాయం కింద రూ.21,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఆపద సమయంలో ఆదుకునే వారే ఆత్మీయ స్నేహితులని నిరూపించారు. ఈ సందర్భంగా రజనీకర్ తో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుని బాధపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాకూరి శ్రీనివాస్ రెడ్డి, బూరుగు(మద్దూరు) కృష్ణ, అర్షం నవీన్ కుమార్, పరకాల మహేందర్ రెడ్డి, కారంపూరి మల్లేశం, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచ్ అనగోని పరుశురాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరేళ్ల మల్లికార్జున గౌడ్ అరెస్ట్

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (జనం సాక్షి): మెదక్ పట్టణం నవాపేట లోని మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆరేళ్ళ మల్లిఖార్జున్ గౌడ్ నివాసం కు మెదక్ పట్టణ సిఐ తో పాటు పోలీసులు వెళ్ళి నానాభీబత్సవం సృష్టించారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఓ వ్యక్తిని దూషించాడని నెపంతో పోలీసులు క్రైమ్ నెం. 62 ఆఫ్ 2026 క్రింద అరెస్ట్ చేసి మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.



దీంతో బిఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు తరలివెళ్ళారు. అనంతరం మెదక్ జిల్లా ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. తర్వాత మెదక్ న్యాయస్థానంలో ?యయస్థానంలో జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు 1.30 పోలీసులు హాజరుపర్చారు.



# 14 నుండి ఏప్రిల్ 16 వరకు పది పరీక్షలు

**ఇంచార్జికలెక్టర్ మధుసూదన్ నాయక్**

మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 28:(జనం సాక్షి ):శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు (సి.ఎస్), డిపార్ట్మెంటల్ అధికారులు (డి.ఓ)లకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్.ఎస్.సి పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, పారదర్శకంగా నిర్వహించే బాధ్యత సి.ఎస్., డి.ఓలపై ఉందన్నారు.
అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేసి, 10 వ తరగతి పరీక్షలను సజావుగా పూర్తి చేసి రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.
జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాలకు చెందిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.
పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు.
పరీక్షా కేంద్రంలో విద్యార్థులను హాల్ టికెట్ ,



అవసరమైన స్టేషనరీతో మాత్రమే అనుమతించాలని, పూర్తిస్థాయి తనిఖీ అనంతరం కేంద్రంలోకి ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలవరకు ఆలస్యంగా వచ్చినా లోనికి అనుమతించవొచ్చని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
ప్రశ్నాపత్రాలను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు సీసీటీవీ నిఘాలోనే తెరవాలని సూచించారు.
ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల ఏర్పాటు, ఏ.ఎన్.యం ల చేత మెడికల్ డెస్క్ ఏర్పాటు చేయాలని, తరగతి గదుల్లో సరిపడా టేబుళ్లు, కుర్చీలు, తగిన వెలుతురు , గాలి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలను పారదర్శకంగా, ఎటువంటి సంఘటనలకు తావు ఇవ్వకుండా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద భారత న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్ 163, సీఆర్‌పీసీ సెక్షన్ 144 అమలు చేయబడుతుందని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్లు కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కానీ పరీక్షా కేంద్రాల్లో అనుమతించబడవని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కమలాకర్, సి.యం.ఓ సుధాకర్ రెడ్డి, ఎ.యం.ఓ డి. శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభం ప్రతిష్ఠా మహోత్సవనికి విరాళం

సిద్ధిపేట,ఫిబ్రవరి 28(జనం సాక్షి)
సిద్దిపేట పట్టణంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ధ్వజస్థంభ ప్రతిష్ఠ వంటి మహోత్సవాలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయమని తెలిపారు.25,000/- రూపాయల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు



అందించారు. శ్రీ మార్కండేయ స్వామివారి ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు యువతలో మంచి సంస్కారాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నంగునూరు ఫిబ్రవరి28 (జనం సాక్షి)
నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గుండా రాజు ఇటీవల ఆరోగ్యం బాగాలేక మరణించడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని టెన్త్ క్లాస్ నంగునూరు 1999,2000 బ్యాచ్ చెందిన మిత్ర బృందం అందరు కలిసి అందరూ కలిసి 21,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించారు. అనంతరం మిత్రబృందం కి మృతుని కుటుంబ సభ్యులు ఆపదలో ఆదుకునే వారు ఆత్మీయ స్నేహితులని నిరూపించారు మిత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు. మిత్ర బృందం రాజు తో



ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ బాధపడుతూ మృతుని కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని ఓదార్చారు. మిత్రబృందం, మృతుని కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డ బస్వాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం

చిన్నంబావి ఫిబ్రవరి 28 జనం సాక్షి
చిన్నంబావి మండల పరిధిలోని గడ్డ బస్వాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలోని రచ్చకట్ట దగ్గర మండల తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ అమానవీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వం, పోలీస్ శాఖ కఠిన



చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పునూర్ ఇంచార్జి ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎం.పి.ఓ రామస్వామి, ఎస్ఐ నాగరాజు, ఆర్.ఐ రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిదంబర్ రెడ్డి, సర్పంచ్ మల్లకల్, ఉప సర్పంచ్ బీసన్న, అంగన్వాడీ టీచర్ వేణమ్మ, డిపిఓ రాజు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుతో.. లోవోల్టేజ్ పరిష్కారం

**చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్..**

పెబ్బేరు ఫిబ్రవరి 28 (జనం సాక్షి)
పెబ్బేర్ మున్సిపాలిటీలో విద్యుత్ సమస్యను పరిష్కరించే దిశగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అడుగులు వేశారు. శనివారం 3వ వార్డులోని విద్యుత్‌లో-వోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ అధునాతన మౌంటెడ్ పోల్ సిస్టం ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. స్థానిక కౌన్సిలర్, ప్రజల విన్నపం మేరకు తక్షణమే స్పందించిన చైర్మన్, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారు. పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని ?"ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడం మా బాధ్యత. వేసవి కాలం దృష్ట్యా విద్యుత్ వినియోగం పెరుగుతుంది కాబట్టి, ఎక్కడా అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ బోయ హరి శంకర్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ వర్ధన్ రెడ్డి, ఎల్లారెడ్డి, యుగంధర్ రెడ్డి, రంగారెడ్డి, విశ్వరూపం, విద్యుత్ శాఖ ఎస్సీ తిరుపతిరావు, డిఈ శ్రీనివాస్, ఏడిఈ శివ శంకర్ రెడ్డి,ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి సబ్ ఇంజనీర్ శ్రీధర్ లైన్ ఇన్స్పెక్టర్ దేవయ్య లైన్మెన్ మధు, రామకృష్ణ, సాయి ప్రసాద్, దశరథం, వార్డు ప్రజలు పాల్గొన్నారు. ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో తమ సమస్య తీరినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# శాస్త్ర విజ్ఞానమే ప్రగతికి సోపానం





**అక్షర కాన్సెప్ట్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే**

జడ్చర్ల, ఫిబ్రవరి 28 (జనంసాక్షి): నేటి బాలలే రేపటి శాస్త్ర వేత్తలని, వారిలోని సృజనాత్మకతకు పదును పెట్టినప్పుడే అద్భుత ఆవిష్కరణలు సాధ్య మవుతాయని, శాస్త్ర విజ్ఞానమే ప్రగతికి సోపానమని మండల విద్యాధికారిని మంజులా దేవి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని అక్షర కాన్సెప్ట్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ విద్యార్థుల ప్రతిభకు అద్దం పట్టింది. ఈ ప్రదర్శనను ఎంఈఓ మంజులా దేవి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ప్రదర్శనలో విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి తయారు చేసిన పలు రకాల ప్రాజెక్టులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్ కు హాజరైన ట్రస్మా జడ్చర్ల అధ్యక్షులు అయూబ్ ఖాన్, నాయకులు బాదేపల్లి రంజిత్ బాబు, కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి సైన్స్ ఫెయిర్‌ను ఆసక్తిగా తిలకించారు. సైన్స్ పట్ల చిన్నతనం నుండే మక్కువ పెంపొందించుకోవాలని, మూఢనమ్మకా లను వీడి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ పడాల రేణుక జగదీష్, ప్రిన్సిపాల్ మోహినుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు అద్భుతమైన ప్రాజెక్టులతో అందరినీ ఆశ్చర్యపరిచారని, పర్యావరణం నుండి ఆధునిక సాంకేతికత వరకు విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు అద్భుతం అన్నారు. ఉపాధ్యాయులు అనిత, కిషోర్, ప్రియాంక, వనజ తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా స్వయంపరిపాలనా దినోత్సవం**

రాజాపూర్, ఫిబ్రవరి 28(జనంసాక్షి):
మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. 46 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆరు నుంచి పదో తరగతి వరకు అన్ని పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థుల చేత ఆటలు ఆడించారు.
ప్రధానోపాధ్యాయులుగా జి శ్రీకాంత్ కలెక్టర్ గా, వైష్ణవి జాయింట్ కలెక్టర్‌గా, సయ్యద్ ఫైసల్ ఆర్ జేడిగా లోకేష్, సౌమ్యశ్రీ డీఈవోగా, ప్రభాస్ ఎంఈఓ గా ఆమాన్ వ్యవహరించారు. చంద్రశేఖర వెంకట రామ న్ గురించి సైన్స్ డే ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, శ్యాంసుందర్, దివాకర్ ని ప్రధానోపాధ్యాయులు సత్కరించారు.





**జివిఆర్‌ఎంలో జాతీయ సైన్స్ దినోత్సవం**

**ఐజ జనం సాక్షి :** అయిజ పట్టణంలో జి.వి.ఆర్.యం ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల విద్యాధికారి రాములు, మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం మన జీవితాన్ని సులభతరం చేయడమే గాక దేశ అభివృద్ధికి దోహ దపడుతుందని చెప్పారు. స్థానిక 20 వార్డ్ కౌన్సిలర్ పర్వీన్ తబస్సుమ్ బేగం , 18 వార్డ్ కౌన్సిలర్ నర్సమ్మ , ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి , వివిధ పాఠ శాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కరస్పా ండెంట్ జె. రాఘవేంద్రరావు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు జె.సతీష్ కుమార్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**



మద్దూరు ఫిబ్రవరి 28 (జనం సాక్షి)
మద్దూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల లో శనివారం రోజు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ స్నేహితులకు పాఠాలను బోధించారు. జిల్లా కలెక్టర్‌గా అరుణ్ యాదవ్, జిల్లా విద్యాశాఖ అధికారి గా సాయి కార్తీక్, మండల విద్యాధికారిగా బద్రి, క్లస్టర్ ప్రదనోపాధ్యా యులుగా అశ్విత్, పాఠశాల ప్రదనోపాధ్యాయులుగా శివకుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదనోపాధ్యాయురాలు వసుందర మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభ వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. మండల విద్యాధికారి బాలకిష్టప్ప, క్లస్టర్ ప్రదనోపాధ్యాయురాలు సవిత, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**ఊరుకొండ పేటలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం**
**ఊర్కొండ ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**



మండలంలోని ఊర్కొండపేట ఉన్నతపాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్ సీవీ రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ (1928) స్మరణార్థం మం డల వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రహీమ్, ఉపాధ్యా యులు హబీబున్నిసాబేగం, ప్రసాద్ నాయుడు, శివ కుమార్, సునీతారాణి ,పాండయ్య, జగన్, కన్నాజి, జగన్, రవి, శోభనబాబు, భరతకుమార్ పాల్గొ న్నారు. గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు చేసిన కృషిని అభినందించారు.

**శ్రీ చైతన్య పాఠశాల, మహబూబ్‌నగర్ బ్రాంచ్-3లో జాతీయ సైన్స్ డే**



మహబూబ్ నగర్ రూరల్ ఫిబ్రవరి 28(జనం సాక్షి):
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ డీఎస్పీ వేంకటేశ్వర్లు మేయర్ శ్రీమతి జి. మమత హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. మనోహర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. శ్రీ చైతన్య సంస్థ ఏజీఎం ఎస్. భాస్కర్ రెడ్డి, ఇంచార్జీలు శంకర్ ఎస్. మౌనిక ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం విజయవంతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

**జాతీయ సైన్స్ దినోత్సవం**

మద్దూరు ఫిబ్రవరి 28 (జనం సాక్షి)
జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం రోజు స్థానిక కృష్ణవేణి హై స్కూల్ మద్దూర్ లో నిర్వహించిన జాతీయ సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని మద్దూర్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి ,శ్రీ సరస్వతి జనార్ధన్ ప్రారంభించారు. ప్రిన్సిపల్ శ్రీ శ్రీనివాసరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, పావని, స్వరూప, రజిత, శ్వేత, సంజీవ్, హనుమంతు, శేఖర్, రీచెన్ విద్యార్థులు పాల్గొన్నారు.





**శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలి**
**- దాసరి సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మగ్దుంపూర్**

నంగునూరు, ఫిబ్రవరి 28(జనం సాక్షి)



విద్యార్థులు ప్రతి విషయాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలిస్తే అనేక విజ్ఞాన విషయాలు వెలుగులోకి వస్తాయని నంగునూరు మండలం మగ్ధుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అన్నారు. పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని(నేషనల్ సైన్స్ డేను) నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశు రాములు, భైరు సత్తయ్య, ధీకొండ గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, ముస్లి రాజయ్య, తడకంటి రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాకాల యాదమ్మ, పారిశుద్ధ్య కార్మికురాలు అమ్ముల స్వప్న తదితరులు పాల్గొన్నారు.


**గీతాంజలి హై స్కూల్‌లో వైజ్ఞానిక మేళ**



మద్దూరు ఫిబ్రవరి 28 (జనం సాక్షి)
జాతీయ సైన్స్ డే సందర్భంగా గీతాంజలి హై స్కూల్ మద్దూరు నందు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**జాజాపూర్ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం**

నారాయణపేట ఫిబ్రవరి 28(జనం సాక్షి):
నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వ సందర్బంగా సైన్స్ పితామహుడు సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. విజయ మధుసూదన్ రావు లక్ష్మణ్ ప్రతాప్ నరసింహ శశిరేఖ నిర్మల మంగళ శ్రీదేవి రఘురాం రెడ్డి , మాణిక్యప్ప వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆరోగ్య భారత్ దిశగా మోడీ సర్కార్ అడుగులు

**బీజేవైఎం నాయకులు రాజగౌడ్**

మక్తల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)



భారత దేశ భవిష్యత్తును నిర్మించే మన ఆడబిడ్డల ఆరోగ్య విషయంలో భారత ప్రధాని నరేంద్ర మోది ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చరిత్రలో నిర్ణయం తీసుకుందని బీజేవైఎం నాయకులు రాజగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ పి వి సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్) ముప్పు నుండి మన ఆడపిల్లలను కాపాడే దిశగా కేంద్ర ప్రభుత్వం ఉచిత హెచ్.పి.వి వ్యాక్సిన్ ను దేశంలో ప్రతి 14 సంవత్సరాల నుండి 15లోపు ఉన్న ప్రతి మహిళలకు ఉచితంగా మోడీ ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. రాబోయే తరాలను గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా రాష్ట్రంలో తల్లిదండ్రుకు తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే మన దేశంలో లక్ష 30 వేల మంది ఈ వ్యాధి బారినపడి పడి 75 వేల మంది చనిపోతే న్నారని అన్నారు. తెలుగు రాష్ట్రాలైనటువంటి ఆంధ్ర, తెలంగాణలో ప్రతి సంవత్సరం 10 వేల కేసులు నమోదు అవుతున్నాయి. తెలంగాణలో గత ఏడాది 3233 కేసులు నమోదు కాగా అందులో 1746 మంది చనిపోవడం జరిగిందన్నారు. అందువల్ల ప్రతి తల్లిదండ్రులు మీ దగ్గరలో ఉండే ప్రభుత్వ ప్రాథమిక కేంద్రానికి తీసుకెళ్లి మీ పిల్లలకు ఉచిత హెచ్ పి వి వ్యాక్సిన్ ను అందించాలని కోరారు

## పౌర హక్కుల పై అవగాహన సదస్సు



నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 (జనం సాక్షి)
నారాయణఖేడ్ మండలం జగనత్పూర్ గ్రామంలో పౌర హక్కుల అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆర్ ఐ మాధవరెడ్డి ఏఎస్ఐ మొగులయ్య అనుముల తుకారాం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన జిల్లా సెక్రటరీ హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన పౌర హక్కులు ప్రతి భారతీయుని రక్షణ కవచమని, వాటిని తెలుసుకోవడం మరియు కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ప్రజలు చైతన్యవంతులై రాజ్యాంగ బాటలో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా పౌర హక్కులపై గ్రామస్థుల్లో మంచి చైతన్యం కలిగింది అన్నారు.

## వాహనదారులకు ఉచితంగా హెల్మెట్ పంపిణీ

అల్లాదుర్గం ఫిబ్రవరి 28 (జనంసాక్షి)
ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సీఐ రేణుక రెడ్డి అన్నారు ,మండల పరిధిలోని రాంపూర్ ఎక్స్ రోడ్ వద్ద అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో క్యాబ్ రూట్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. డ్రైవింగ్ లైసెన్స్ ఉండి, హెల్మెట్ లేని వాహనదారులకు హెల్మెట్లు అందజేశారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆమె వాహన దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం ,పెద్ద శంకరంపేట ,ఎస్ఐలు శంకర్, ప్రవీణ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ,నేషనల్ హైవే సిబ్బంది ప్రభాకర్ రెడ్డి మొయినోద్దీన్ పాల్గొన్నారు.



## కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటాం

నంగునూర్ ఫిబ్రవరి 28 (జనం సాక్షి)
మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఆటో డ్రైవర్ కార్మిక విభాగం అధ్యక్షులు గోనెపెల్లి సిద్దేశ్వర గౌడ్ అన్నారు .నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబీకుడైన పంగా నరసింహారెడ్డి తండ్రి పాపిరెడ్డి .కుమారుడైన నరసింహారెడ్డి రోజు పని చేస్తే గాని కుటుంబం గడవని పరిస్థితిలో ఉన్నాడు వారం రోజుల క్రితం పనిమీద టు వీలర్ వాహనంపై నంగునూరు నుండి సిద్దన్నపేటకు వస్తున్న దారిలో వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న ఓమిని వాహనానికి గుద్దడం వలన నరసింహారెడ్డికి కాలుకు తలకు తీవ్రమైన గాయం కావడంతో హాస్పిటల్ కి వెళ్లడానికి నిర్లక్ష్యం చేయడంతో రెండు రోజుల తర్వాత సీరియస్ కావడం వల్ల. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు. తరలించడంతో అప్పటికే ఆలస్యమైనందున కాలుకు తలకు తగిలినటువంటి గాయంతో బ్లడ్ ఇన్ఫెక్షన్ కావడంతో చికిత్స పొందుతూ గాంధీ హాస్పిటల్ లో మరణించినాడు. నరసింహా రెడ్డి కుటుంబానికి ఎక్స్గ్రేషియా ఆర్థిక సాయం అందేలా చేస్తామని భార్య రజిత కుమారుడు శేఖర్‌ను పరామర్శించి అదేవిధంగా నంగునూరు మండలానికి గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు ఆరే శ్రీనివాస్ గౌడ్ తల్లి ఆరే విజయ వృద్ధురాలు అనారోగ్యంతో మరణించడంతో శ్రీనివాస్ ను పరమర్శించిన జిల్లా ఆటో డ్రైవర్ కార్మిక విభాగం అధ్యక్షులు నంగునూరు మండల కార్మిక విభాగం అధ్యక్షులు గోనేపల్లి సిద్దేశ్వర్ గౌడ్ పరామర్శించారు.

జిల్లా ఆటో డ్రైవర్ కార్మిక విభాగం అధ్యక్షులు గోనెపెల్లి సిద్దేశ్వర్ గౌడ్



మండల ఆటో కార్మిక విభాగం కమిటీసభ్యులు ఆటోఅధ్యక్షుడుఆంజనేయులు, మండల కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి. హనుమంతు. అమాలి కార్యదర్శి గజ్జల మధు. సుధాకర్ ,సిద్దన్నపేట గ్రామస్తులు,కార్మికులు,కుటుంబీకులు పంగ తిరుపతిరెడ్డి. పంగ మల్లారెడ్డి. పంగారాజేందర్ . పుల్లగుర్ల శ్రీనివాస్ . సంపత్. పుల్లగుర్ల రాజురెడ్డి. పంగ మహేందర్ రెడ్డి . గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిని బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ : సర్పంచ్ శ్రీజ - జీవన్ రెడ్డి

కోహెడ ఫిబ్రవరి 28:( జనంసాక్షి ):-
మండలంలోని వింజపల్లి గ్రామంలోని పెరుకలగడ్డ ప్రాంతంలో మినీబ్రిడ్జి నిర్మాణానికి సర్పంచ్ అన్నాడి శ్రీజ - జీవన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పల్లెల్లో అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ముందు ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటస్వామి, పాలక వర్గ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు బద్ధం తిరుపతి రెడ్డి, శెట్టి



సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ సాహితీ రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రాల రాజేశ్వర్ రెడ్డి, గర్రెపల్లి రవీందర్ గౌడ్, నంగునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మాడల్ ఐక్యరాజ్యసమితి

మెదక్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):
మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టరేట్ ఆడిటోరియంలో సోషల్ ఫోరమ్ సహకారంతో మాడల్ ఐక్యరాజ్యసమితి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా అడిషనల్ కలెక్టర్ నగేష్, మెదక్ జిల్లా విద్యాధికారి విజయ, జెడ్పి సీఈవో ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, హవెలి ఘనపూర్ ఎంఈఓ మధుమోహన్, సీఎమ్ఓ రాజు, ఏ ఎస్ ఓ నవీన్ హాజరయ్యారు. న్యాయ నిర్ణయతలుగా మెదక్ ఎంఈఓ శంకర్, ప్రధానోపాధ్యాయులు రఘు వర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు, చైర్మన్ రవిబాబు, వైస్ చైర్మన్ నర్సింలు, అనుసంధాన కర్తగా ప్రభాకర్, సూపర్వైజర్లు గా దేవి సింగ్,సత్యనారాయణ, ప్రసాద్ రెడ్డి, ప్రశాంత,భూలి బాయి,సంగీత, సుజాత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాల నుండి



ఇద్దరు ఇద్దరు విద్యార్థుల చొప్పున 56 దేశాల ప్రతినిధులుగా పాల్గొని, ఆ దేశాల తరపున చర్చలో పాల్గొనడం జరిగింది. 10 పాఠశాలల నుండి జర్నలిస్టుగా పదిమంది విద్యార్థులు వ్యవహరించారు. సమావేశంలో పాల్గొని ప్రసంగించినటువంటి విద్యార్థులను 11 మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరిగింది ఏ ఎం ఓ సుదర్శనమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, స్వరూప రాణి,కిషన్ ప్రసాద్, లింగం పాల్గొన్నారు.

## జీవవైవిద్య ప్రాంతాన్ని కాపాడుకోవాలి

అమీన్పూర్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి)
జీవవైవిద్య ప్రాంతమైన అమీన్పూర్ పెద్ద చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమీన్పూర్ పెద్ద చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్పూర్ పెద్ద చెరువును జీవవైవిద్య ప్రాంతంగా ప్రకటించారని గుర్తు చేశారు. అమీన్పూర్ పెద్ద చెరువులో కలుషిత జలాలు, ఆక్రమణలు, వ్యర్థాల పారబోత లాంటి వాటితో ప్రమాదం ముంచుకొస్తుందన్నారు. ప్రపంచ దేశాల నుంచి ఎంతో దూరం ప్రయాణించి వచ్చే అరుదైన పక్షులు కలుషితాల కారణంగా రాలేకపోతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి చెరువులో కలుషితాలు కలవకుండా వ్యర్థాలను వేయకుండా ఎంతో విలువైన జీవవైవిద్య ప్రాంతాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు విష్ణు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతుబంధు ఎప్పుడు ఏస్తావ్ రేవంత్ రెడ్డి**
**మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య**



నంగునూర్ ఫిబ్రవరి 28 (జనం సాక్షి):
రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను పూర్తిగా విస్మరించారని రైతులకు రైతుబంధు ఎప్పుడు వేస్తాఓ చెప్పాలని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య మాజి ఏఎంసి వైస్ చైర్మన్ వేణు చక్రవర్తి అన్నారు శనివారం నాడు మండల పరిధిలోని పాలమకుల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇప్పటివరకు రైతుబంధు వేయడం లేదని రైతులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతుబంధు వేయాలన్నారు.గంగుల రవి శామంతుల కనకరాజు ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

కొండాపూర్ ఫిబ్రవరి 28 జనం సాక్షి
మండల పరిధిలోని గంగారం పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ. శేతు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా రిత్విక్, పిటిగా జస్వంత్, ఉపాధ్యాయులుగా అపిక, సురక్షిత, శ్రీజ,ప్రియాంక, తేజశ్రీ, శ్రీవల్లి, వైష్ణవి, జీ.వైష్ణవి, నందిని, శివ వంశీ, విద్యార్థులు వివిధ సబ్జెక్టుల టీచర్లుగా పాత్రలు పోషించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులు వివిధ పాత్రలలో జీవించి వారి ప్రతిభను బయలుపచ్చిన విధానాన్ని పాఠశాల సిబ్బంది వారిని అభినందించారు.



# సీసీ కెమెరాలు అభివృద్ధికి మరొక మెట్టు



తూప్రాన్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి)::: పాఠశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు అభివృద్ధికి మరో మెట్టు అని నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ రాథోడ్ నాయక్ తెలిపారు. 4వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ జైపాల్ రాథోడ్ నాయక్ బహుకరించిన సీసీ కెమెరాలను బీఆర్ఎస్ నాయకుడు బొంది రవీందర్ గౌడ్ శనివారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ కాశిరెడ్డి, కౌన్సిలర్లు చెలిమెల రాములు, పట్టణ పురోహితుడు సలాక రాజేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు. సర్ సి.వి. రామన్ జయంతి , జాతీయ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సమావేశానికి బొంది రవీందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి దిశగా సాగుతున్నాయని తెలిపారు.

పాఠశాల హెడ్‌మాస్టర్ పట్లోరి లక్ష్మణ్ వచ్చిన తర్వాత పాఠశాలలో విశేష మార్పులు చోటుచేసుకున్నాయని ఆయన కొనియాడారు. ఒకప్పుడు 140 మంది మాత్రమే ఉన్న విద్యార్థుల సంఖ్యను 400 దాటేలా చేర్పులు పెంచి, నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తు న్నారని ప్రశంసించారు.

ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ పట్లోరి లక్ష్మణ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు కూర్చునేందుకు డైనింగ్ హాల్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. అలాగే సురక్షిత తాగునీటి కోసం వాటర్ ప్యూరిఫైయర్ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ పురోహితుడు సలాక రాజేశ్వర శర్మ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే మార్గ దర్శకత్వం లభిస్తే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలమవుతుందని అన్నారు. ఉపాధ్యాయుల సేవాభావం విద్యార్థులకు అదృష్టమని పేర్కొన్నారు. 4వ వార్డు కౌన్సిలర్ జైపాల్ రాథోడ్ నాయక్ మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపాలిటీలోని ప్రైమరీ పాఠశాల ఆదర్శవంతంగా ఎదగాలని ఆశిస్తూ, పాఠశాల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల విద్యార్థుల భద్రత పెరగడమే కాకుండా, క్రమశిక్షణ వాతావరణం మెరుగుపడుతుందని విద్యా వేత్తలు అభిప్రాయపడుతున్నారు. తూప్రాన్ ప్రైమరీ పాఠశాలలో ఈ సదుపాయం ఏర్పాటు కావడం తల్లిదండ్రుల్లోనూ విశ్వాసాన్ని పెంచుతోంది అని కౌన్సిలర్ జైపాల్ రాథోడ్ నాయక్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ.అమరవాణి, డి. జ్యోతి, బి. దుర్గా, వి. వనిత, ఏ. శ్రీవాణి, ఆర్. రజిత, కె. పద్మ, ఎం.డి. నుస్రత్, నరేష్ రెడ్డి, తిరుమలతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు వార్డుల్లో పర్యటించిన చైర్మన్ నాగేష్ శెట్కార్



నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో మున్సిపల్ ప్లానింగ్ ఆఫీసర్ 2వ వార్డ్ కౌన్సిలర్ సురేఖ 5వ వార్డ్ కౌన్సిలర్ మహేష్ 9వ వార్డ్ కౌన్సిలర్ బాణపురం రాజు 13వ వార్డ్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు చామకురా పాండు పాల్గొన్నారు. ప్రతి వార్డ్‌లో రోడ్ల దుస్థితి, మురికి కాలువల సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు వంటి అంశాలను పరిశీలించారు. ప్రజల నుంచి సమస్యలను స్వయంగా విని, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని చైర్మన్ నాగేష్ శెట్కార్ స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడం మున్సిపాలిటీ ప్రాధాన్య లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ఆర్టీసీ బస్సు లారీ ఢీకొని 15 మందికి గాయాలు



సదాశివపేట ఫిబ్రవరి 28(జనం సాక్షి) సదాశివపేట జాతీయ రహదారి 65 పై బైపాస్ రోడ్డులోని మూలమలుపు వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జహీరాబాద్ నుంచి సదాశివపేట వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, హైదరాబాద్ నుంచి జహీరాబాద్ వైపు వెళ్తున్న లారీ ఒకదానికొకటి ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 15 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్స్ లో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# పది పరీక్షల తీరు మారేనా.. ?

బాగా చదివే విద్యార్థులకు న్యాయం చేయడంతో పాటు విద్యార్థులకు చదువుకోవాలని ఇంట్రెస్ట్ కలిగించాలని ఇక్కడి ప్రజలు, విద్యావంతులు కోరుతున్నారు.

**ఎన్ ఆర్ ఫాంస్ సబ్మిషన్ ఎంఈఓ వసూళ్లు...**

పదవ తరగతి ఎన్నార్ ఫామ్స్ సబ్మిషన్ చేయడానికి ఒక స్టూడెంట్ దగ్గర నుంచి ఇంత లెక్క కట్టి నారాయణఖేడ్ ఎంఈఓ ప్రతి స్కూల్ నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నాడు అని ఆరోపణలు ఉన్నట్లు నారాయణఖేడ్ విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. అలాగే పర్మిషన్ లేని స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని పలుసార్లు విద్యార్థి సంఘాలు ఎంఈఓ ను కలిసి వినతి పత్రం అందించగా ఆయా స్కూల్లో వారి వద్ద నుండి కూడా మామూలు తీసుకొని విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాడని ఇక్కడ విద్యార్థులు ప్రజలు అంటున్నారు.

**పేరెంట్స్ వారి ఆలోచనలు మార్చుకోవాలి....**

పేరెంట్స్ తమ పిల్లలకి కచ్చితంగా పూర్తి మార్కులు రావాలనే ఆలోచన మార్చుకోవాలని సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచుకునే విధంగా వారిని ప్రోత్సహిస్తే బాగుంటుందన్నారు. కేవలం మార్కుల ఆధారంగానే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడని సబ్జెక్టు నాలెడ్జ్ ఉన్నప్పుడే మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని మేధావులు అంటున్నారు. ఒత్తిడితో కూడిన విద్య విద్యార్థుల భవిష్యత్తుకే అతి ప్రమాదకరమని అంటున్నారు.

# కొత్త ఆవిష్కరణలను కనుగొనండి

**– ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు**



కొత్తపల్లి ఫిబ్రవరి 28 (జనం సాక్షి) విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను కనుగొనాలని ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిడిజింత లో శనివారం నాడు సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ సైన్స్ పై కొత్త పునాదులు వేయడం మనకు గర్వకారణం అన్నారు. విద్యార్థులు సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. ప్రతి వ్యక్తి జీవితం సైన్స్ తో ముడిపడి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సైన్స్ పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. సైన్స్ నుండి మానవ జీవితం సుఖవంతమైనదని పేర్కొన్నారు. సైన్స్ వల్ల మూఢనమ్మకాలను తెజించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ కు సంబంధించిన ఎగ్జిబిషన్ తిలకించారు. ఆటపాటలతో, స్కిట్ తో సైన్స్ పై విద్యార్థులు అవగాహన కల్పించారు. అంతేకాకుండా సైన్స్ జీవితానికి ఎలా ఉపయోగపడుతుందో స్కిట్స్ రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, వేణుగోపాల్, దేవేంద్రప్ప, భీమ్సేన్, నగేష్, వెంకట్ రాములు, ఆనంద్, రామకృష్ణ, వరలక్ష్మి, సైన్సు ఉపాధ్యాయులు శ్రీనివాస్, హనుమంతు, పిడి కతలప్ప, షఫీ, సదా, విద్యార్థులు పాల్గొన్నారు.

# కులమత బేధాలు లేకుండా కలిసిమెలిసి జీవించాలి

– తహసిల్దార్ ఫర్హీన్ షేక్

హత్నూర, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) కులమత బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని తహసిల్దార్ ఫర్హీం షేక్ అన్నారు. మండలంలోని నస్తీపూర్ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. సాటి మనుషుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమ,స్నేహభావంతో మెలగాల న్నారు. అగ్ర కులస్తులకే ఆలయ ప్రవేశమంటూ కొందరు వ్యక్తులు గుడిలోకి రానివ్వడం లేదని ఓ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఆమె దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన తహసిల్దార్ ఫర్హీన్ షేక్ గ్రామస్తులందరి సమక్షంలో దళిత సామాజిక వర్గం వారిని ఆలయ ప్రవేశం చేయించారు.పూజారి మాణిక్ శర్మ చేత వారందరి పేరు మీద అర్చన చేయించారు.ఆలయంలోకి వెళ్లకుండా అడ్డుకోవడం నేరమన్నారు.కార్యక్రమంలో సర్పంచి ప్రమీల,ఉప సర్పంచి మహేందర్,వార్డు సభ్యులు శంకర్,ఎల్లమ్మ, దశరథ,మౌనిక,మమత,కళ్యాణ్,వీడీసీ చైర్మన్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి

– మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్



మెదక్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి): అతివేగమే రోడ్డు ప్రమాదాలకు కారణం... డ్రైవింగ్లో హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరి అని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ అన్నారు. మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరేడ్‌కు హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దృఢత్వం (ఫిజికల్ ఫిట్‌నెస్) ఎంతో అవసరమని సూచించారు. కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్, సీఐలు జార్జ్, శ్రీ మహేష్, కృష్ణమూర్తి, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో 6 మంది ఫార్మసీ ఆఫీసర్లకు పదహోన్నతులు

సంగారెడ్డి, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) సంగారెడ్డి జిల్లాలోని 6 మంది ఫార్మసీ ఆఫీసర్లకు సీనియర్ ఫార్మసీ ఆఫీసర్లుగా పదోన్నతి లభించింది. ఈర్లా భాస్కర్ రావు, కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి హైదరాబాద్ ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి, ఏ . వెంకటేశం, చింతలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రభుత్వ మెటర్నిటీ హాస్పిటల్ సుల్తాన్ బజార్ హైదరాబాద్, కే . కృష్ణవేణి, ఆర్ హెచ్ సి పటాన్చెరు నుండి ఉస్మానియా హాస్పిటల్, హైదరాబాద్ .ఎం . మల్లయ్య , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామచంద్రపురం నుండి నీలోఫర్ హాస్పిటల్ హైదరాబాద్, సయ్యద్ ముజాహిద్ అలీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆత్మకూరు నుండి ఉస్మానియా హాస్పిటల్ హైదరాబాద్, బి .ఉమాశంకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కనుకుంటా నుండి మోదరన్ మేటర్నిటీ హాస్పిటల్ , పెట్లబుర్జు హైదరాబాద్, పదోన్నతులపై వెళ్లారు.





## మాజీ మంత్రిని కలిసిన చైర్ పర్సన్, కౌన్సిలర్లు

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 28 : మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొంది పదవి బాధ్యతలు స్వీకరించిన చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ-బాల నర్సయ్య,వైస్ చైర్ పర్సన్ మేడిశెట్టి ఉమా-శ్రీధర్ తోపాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు శనివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును జనగామ జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారిని అభినందించి శాలువాతో సన్మానించారు. సన్మానం పొందిన వారిలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ తోపాటు కౌన్సిలర్లు కమలపురం గీతాంజలి, నిమ్మ సుప్రజ, బుదారి సురేష్, వీరబత్తిని సదానందం, మహమ్మద్ ఎజాజ్ ఉన్నారు.

## శ్రీరంగాపూర్‌లో పంచాయతీ కార్యవర్గం సమావేశం



శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 28 జనం సాక్షి : శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీ యందు సర్పంచు ముంత మద్దిలేటి యాదవ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి సహదేవుడు, ఉప సర్పంచ్ ఖాజా, వార్డు మెంబర్లతో గ్రామ సభను నిర్వహించి గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామం చుట్టూ ఉన్నటువంటి ముండ్ల కంచెను తొలగించుట, వార్డుల్లో వీధి కుక్కలను చిన్న చిన్న పిల్లలపై దాడి చేయడం వాటిని పూర్తి స్థాయిలో నిర్మూలన కొరకు చర్చించడం జరిగినది. వార్డుల్లో తిరిగి సమస్యలను గుర్తించి యుద్ధ ప్రాతిపాదికన పనులు పూర్తి చేయాలని సర్పంచ్ ముంత మద్దిలేటి యాదవ్ వార్డు సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ముంత మద్దిలేటి యాదవ్, ఉపసర్పంచ్ ఖాజా, పంచాయతీ కార్యదర్శి సహదేవుడు, వార్డు మెంబర్లు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఆవిష్కరణలను కనుగొనండి

**ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు**

కొత్తపల్లి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)
విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను కనుగొనాలని ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిడిజింత లో శనివారం నాడు సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ సైన్స్ పై కొత్త పునాదులు వేయడం మనకు గర్వకారణం అన్నారు. విద్యార్థులు సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. ప్రతి వ్యక్తి జీవితం సైన్స్ తో ముడిపడి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సైన్స్ పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. సైన్స్ నుండి మానవ జీవితం సుఖవంతమైనదని పేర్కొన్నారు. సైన్స్ వల్ల మూఢనమ్మకాలను తెజించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ కు సంబంధించిన ఎగ్జిబిషన్ తిలకించారు. ఆటపాటలతో, స్కిట్ తో సైన్స్ పై విద్యార్థులు అవగాహన కల్పించారు. అంతేకాకుండా సైన్స్ జీవితానికి ఎలా ఉపయోగపడుతుందో స్కిట్స్ రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, వేణుగోపాల్, దేవేంద్రప్ప, భీమ్సేన్, నగేష్, వెంకట్ రాములు, ఆనంద్, రామకృష్ణ, వరలక్ష్మి, సైన్సు ఉపాధ్యాయులు శ్రీనివాస్, హనుమంతు, పిడి కతలప్ప, షఫీ, సదా, విద్యార్థులు పాల్గొన్నారు.




# పెద్దమ్మ తల్లి దేవాలయంలో సుహాసిని రెడ్డి పూజలు

శివ్వంపేట ఫిబ్రవరి 28 జనంసాక్షి : గత మూడు రోజులుగా మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి జాతరోత్సవాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి శనివారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతర ఉత్సవాలకు హాజరై దేవాలయం లో అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆతరువాత రూప్లాతాండ గ్రామ పంచాయతీ పాండ్యా తండా కాట్రోజ్ బుజ్జి అల్లిపూర్ గ్రామానికి చెందిన సంద బిక్షపతి లకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన 5 లక్షల ఆర్థిక సాయంతో తమ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకున్నారు. ఈ గృహప్రవేశ కార్యక్రమానికి సుహాసిని రెడ్డి హాజరై గృహప్రవేశం లో పాల్గొని వారికి పట్టు వస్త్రాలను పెట్టి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు బండారి గంగాధర్, మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ లు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుంది పేదల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్, రాధాకృష్ణ, రూపుల తండా సర్పంచ్ కిషన్ నాయక్, అల్లిపూర్ సర్పంచ్ చింతల కుమార్, మన్నె శ్రీనివాస్, వెంకటేష్, చిన్నకృష్ణ, బాలరాజు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు కంటి పరీక్షలు - "అరైవ్ అలైవ్"

"మహబూబ్ నగర్ అర్బన్ ఫిబ్రవరి 28(జనం సాక్షి ):అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం భాగంగా మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజన్ గార్డెన్ నందు డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎజాజుద్దీన్ గారి ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి ప్రారంభించారు. డ్రైవర్లకు కంటి పరీక్షల ప్రాముఖ్యత జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్లకు మంచి చూపు ఉండటం రోడ్డు భద్రతలో అత్యంత కీలకమని తెలిపారు. కంటి పరీక్షలు చేయించు కోవడం ద్వారా ఎదురుగా వచ్చే వాహనాలు, అడ్డంకులను ముందుగానే గుర్తిం చవచ్చు అన్నారు. వాహన డ్రైవర్లు అందరు నిరం తరం కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచిం చారు. ఈ



కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎజాజుద్దీన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర రెడ్డి టూ టౌన్ పోలీస్ సిబ్బంది తో పాటు పెద్ద ఎత్తున డీసీఎం డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

## జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు : జిల్లా ఎస్పీ



మెదక్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి): మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా మార్చ్ 01 నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ -- 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## నీట మునిగిన బాలుడు... శవమై తేలాడు

కొల్చారం, ఫిబ్రవరి 28 (జనం సాక్షి): చేపలు పట్టడానికి తండ్రి వెంట వెళ్ళిన నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం కొల్చారం



మండలం పోతిరెడ్డిపల్లిలో వెలుగు చూసింది. గ్రామస్తులు, మృతిని బంధువుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సార వెంకటేశం, శిరీష దంపతుల కుమారుడు తనీష్ (4) అలియాస్ బిట్టు చేపలు పట్టడం కోసం గ్రామ శివారులోని పెద్ద చెరువు వద్దకు తన తండ్రితో కలిసి వెళ్ళాడు. బిట్టును చెరువు ఒడ్డున కూర్చోబెట్టి.. తండ్రి చేపలు పట్టడానికి చెరువులోకి వెళ్లాడు. అయితే చాలా సమయం వరకు తండ్రి రాకపోవడంతో తనీష్ సైతం చెరువులోకి దిగి నీట మునిగి మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని తండ్రి వెంకటేశం ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినిద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని.. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## కల్వకుర్తిలో ఘనంగా టైలర్స్ డే దినోత్సవం

– ముఖ్య అతిథులుగా చైర్పర్సన్ బృంగి రత్నమాల వైస్ చైర్పర్సన్ శనవాజ్ ఖాన్



కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 28,(జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి లో ఘనంగా ప్రపంచ టైలర్స్ టైలర్స్ దినోత్సవం వేడుకలను టైలర్ షాప్ యజమానులు,వర్కర్స్, ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల,వైస్ చైర్పర్సన్ శనవాజ్ ఖాన్, 18 వ వార్డు కౌన్సిలర్ ఎండి నాజియా మక్బుల్,మూడో వార్డు కౌన్సిలర్ రామునాయక్, శనివారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లేడీస్ టైలర్ అధ్యక్షుడు ఎస్ కే వహీద్ మాట్లాడుతూ,,టైలర్స్ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలుతెలిపారు. ఈ వృత్తి పైన ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని అన్నారు.కుట్టు మిషన్ రూపొందించిన విలియమ్స్ ను గుర్తు చేసుకునే విధంగా టైలర్స్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. టైలర్స్ అసోసియేషన్,చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్,కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఫోటోలు పెట్టనా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. టైలర్ సంఘం అధ్యక్షులు సభ్యులు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ చైర్పర్సన్ బృంగి రత్నమాల,వైస్ చైర్పర్సన్ షాహిద్,వార్డు కౌన్సిలర్లు నాజియా,రామునాయకు లను శాల్వాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్పర్సన్ మాట్లాడుతూ వచ్చే లా ఫిబ్రవరి వరకు టైలర్స్ అసోసియేషన్ బిల్డింగు కంప్లీట్ చేసి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టైలర్స్ సంఘం అధ్యక్షులు ఎస్కే వహీద్, శ్రీరామబాలాజీటైలర్ టైలర్ షాప్ ఓనర్ బోడపాండయ్య, ఆర్ఎం టైలర్సలీం ఖాన్,వర్కర్స్,లు పాల్గొన్నారు.

# వాహన దారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు

**జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



తూప్రాన్ ఫిబ్రవరి 28 (జనం సాక్షి): వాహనదారుల నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. తూప్రాన్ టోల్గేట్ వద్ద మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆరేవు అలైవు రెండవ దశ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వాహనదారులు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలని వాహనానికి ఇన్సూరెన్స్ హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. వాహనదారులకు దృష్టి లోపం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పుష్పగిరిఆస్పత్రి ఆధ్వర్యంలో వాహనదారులకు డ్రైవర్లకు కంటిపిలు చేస్తున్నామని అవసరమైన కళ్లద్దాలను ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామని అన్నారు కండ్లకోయ సిఎంఆర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని ఆస్పత్రి ఆధ్వర్యంలో అనేక పరీక్షలతో పాటు ఆపరేషన్ ఉచితంగా చేస్తున్నామని అన్నారు. మానవ తప్పిదల వాళ్ళని ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. తూప్రాన్ ఎంఈఓ సత్యనారాయణ టోల్గేట్ అధికారులు రంగారావు రవితేజ కృష్ణ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడు నోట్ బుక్ పంపిణీచేశారు. అనంతరం డ్రైవర్లతోరోడ్డు భద్రతపై ప్రమాణం చేయించారు.

## జీవవైవిధ్య ప్రాంతాన్ని కాపాడుకోవాలి

అమీన్పూర్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) జీవవైవిధ్య ప్రాంతమైన అమీన్పూర్ పెద్ద చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమీన్పూర్ పెద్ద చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్పూర్ పెద్ద చెరువును జీవవైవిధ్య ప్రాంతంగా ప్రకటించారని గుర్తు చేశారు. అమీన్పూర్ పెద్ద చెరువులో కలుషిత జలాలు, ఆక్రమణలు, వ్యర్థాల పారబోత లాంటి వాటితో ప్రమాదం ముంచుకొస్తుందన్నారు. ప్రపంచ దేశాల నుంచి ఎంతో దూరం ప్రయాణించి వచ్చే అరుదైన పక్షులు కలుషితాల కారణంగా రాలేకపోతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి చెరువులో కలుషితాలు కలవకుండా వ్యర్థాలను వేయకుండా ఎంతో విలువైన జీవవైవిధ్య ప్రాంతాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు విష్ణు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు నిర్మించాలి

పుల్కల్, ఫిబ్రవరి 28( జనం సాక్షి) : మండలంలోని బొమ్మ రెడ్డి గూడెం తండా గ్రామపంచాయతీ లో మరుగుదొడ్లు,ఇంకుడు గుంతలు నిర్మించేలా చొరవ తీసుకోవాలని శనివారం ఆ గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ జిల్లా అదనపు కలెక్టర్ పాండు కు వినతి పత్రం అందజేశారు. తన తండా పంచాయతీలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు మంజూరు చేయించి ప్రజల ఇబ్బందులు తొలగించేలా చర్య తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, మరుగుదొడ్డి విషయంలో అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ జైపాల్ నాయక్ తెలియజేశారు.



## మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మాడల్ ఐక్యరాజ్యసమితి



మెదక్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి): మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టరేట్ ఆడిటోరియంలో సోషల్ ఫోరమ్ సహకారంతో మాడల్ ఐక్యరాజ్యసమితి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా అడిషనల్ కలెక్టర్ నగేష్, మెదక్ జిల్లా విద్యాధికారి విజయ, జెడ్పి సీఈవో ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, హవెలి ఘనపూర్ ఎంఈఓ మధుమోహన్, సీఎమ్ఓ రాజు, ఏ ఎస్ ఓ నవీన్ హాజరయ్యారు. న్యాయ నిర్ణయతలుగా మెదక్ ఎంఈఓ శంకర్, ప్రధానోపాధ్యాయులు రఘు వర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు, చైర్మన్ రవిబాబు, వైస్ చైర్మన్ నర్సింలు, అనుసంధాన కర్తగా ప్రభాకర్, సూపర్వైజర్లు గా దేవి సింగ్,సత్యనారాయణ, ప్రసాద్ రెడ్డి, ప్రశాంత,భూలి బాయి,సంగీత, సుజాత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాల నుండి ఇద్దరు ఇద్దరు విద్యార్థుల చొప్పున 56 దేశాల ప్రతినిధులుగా పాల్గొని, ఆ దేశాల తరపున చర్చలో పాల్గొనడం జరిగింది. 10 పాఠశాలల నుండి జర్నలిస్టుగా పదిమంది విద్యార్థులు వ్యవహరించారు. సమావేశంలో పాల్గొని ప్రసంగించినటువంటి విద్యార్థులను 11 మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరిగింది ఏ ఎం ఓ సుదర్శనమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, స్వరూప రాణి,కిషన్ ప్రసాద్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## బగ్గిల వాహనాల పోటీలకు సై

పూర్తి చేయగా, 35 వాహనాలు బ్రేక్ టెస్టులో ఉత్తీర్ణులై డైనమిక్ రౌండ్స్ కు అర్హత సాధించాయి. ఈ పోటీల్లో భద్రతా పరీక్షలు పోటీ నాణ్యతను , విశ్వసనీయతను నిర్ధారించే కీలక పరీక్షలన్నీ నిర్వహించటం జరిగింది ఆదివారం ఫైనల్ రేసింగ్ కోసం బగ్గీలు అన్ని సిద్ధమైనాయి. బి.వి.ఆర్ ఐటీ లో ఆదివారం ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు బగ్గిల వాహనాల ఫైనల్ రీసింగ్ పోటీలు జరగనున్నాయి. ఇందులో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రదానం ప్రధానం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అయితే క్లాస్ రూమ్ లో వెలుపల విద్య అనుభవాధారిత అభ్యాస విధానం అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ చర్చలో నామ్టెక్ డైరెక్టర్ డా. కె. సి. వోరా మోడరేటర్ గా వ్యవహరించారు. ఈ చర్చలో ఐఐటీ హైదరాబాద్ అకాడెమిక్ డీన్ ప్రొఫెసర్ అశోక్ కుమార్ పాండే, ఐఐటీ తిరుపతి ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ వి. ఆర్. గణేశన్, ఖాట్మండు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గోకర్ణ పౌడెల్, ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్మెంట్ కౌన్సిల్ ప్రతినిధి గరిమా ఝూంబ్, మ్యాథ్వర్క్స్ మేనేజర్ డా. వీర్ అలక్షేంద్ర, గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు పర్శురామ్ పాక, సే ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ నాయర్ , టీవీఎస్ మోటార్ కంపెనీ ప్రోగ్రామ్ మేనేజర్ పద్మేష్ సేవ్డా పాల్గొన్నారు. అకాడమియా , పరిశ్రమ మధ్య గ్యాప్ను తగ్గిస్తూ, విద్యార్థులకు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అందించే అనుభవాధారిత వేదికల ప్రాముఖ్యతపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బివి రాజు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, శ్రీ బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు యం బాజా సే ఇండియా మేనేజర్, శ్రీ బి బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ టిఎల్ఎన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పదవి విరమణ సన్మానం

మల్దకల్ ఫిబ్రవరి28 (జనంసాక్షి)మండలంలోని కుర్తి రావులచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడుసుబ్బన్న పదవీ విరమణ జరిగింది. శనివారముఈ కార్యక్రమానికి ఎంఈఓ సురేష్ ముఖ్య అతిథిగా హాజరు కాగా పదవీ విరమణ పొందుతున్న సుబ్బన్న దంపతులలకు శుభాకాంక్షలు తెలిపి,భగవంతుడి ఆశీస్సులతో భావి జీవితం ఆరోగ్య, అష్టైశ్వార్యాలతో గడపాలని కోరారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్య పట్ల శ్రద్ధ చూపాలని ఆశిస్తూ,పదవీ విరమణ కార్యక్రమంను ఘనంగా నిర్వహించిన గ్రామస్తులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులను అభినందించారు.

## మున్సిపాలిటీలోముమ్మరంగా కొనసాగుతున్న మరమ్మతు పనులు



అమరచింత జనం సాక్షి ఫిబ్రవరి 28 మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ముమ్మరంగా మరమత్తు పనులు కొనసాగుతున్నాయి ఏడో వార్డులో ఈ యొక్క కాలనీ ప్రజల ఫిర్యాదు మేరకు కాలువ లో అడ్డంగా ఉన్న బండ రాయిని బ్లాస్టింగ్ చేసి తీయడం జరిగింది. ప్రజలకు దుర్వాసన వెదజల్ల కుండా మున్సిపాలిటీ అధికారులు మార్గం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జింక సువర్ణ రవి యాదవ్ వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్. వార్డ్ కౌన్సిలర్లు రాములు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల అభ్యున్నతే ధ్యేయం

**జిల్లా మత్స్య చైర్మన్ గోనెల శ్రీనివాసులు**

జడ్చర్ల, ఫిబ్రవరి 28 (జనంసాక్షి): ముదిరాజ్ కులస్థుల, మత్స్యకారుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గోనెల శ్రీనివాసులు ముదిరాజ్ అన్నారు. మిడ్జిల్ మండలం బైరంపల్లిలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, మత్స్య సొసైటీల్లో మరణించిన సభ్యుల వారసులకు సభ్యత్వం కల్పించడంతో పాటు, ఉన్నత చదువులు చదివే మత్స్యకార బిడ్డలకు హాస్టల్, కళాశాల సీట్ల విషయంలో పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామంలో ముదిరాజ్ భవన ఏర్పాటుకు మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ఎంపీ డీకే అరుణల సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ గోపాల్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు జంగయ్య, సభ్యులు యాదయ్య, మల్లికార్జున్, గౌడుగు నారాయణ, కృష్ణ, రామకృష్ణ, లింగం తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలి

**– జిల్లా ఇంచార్జి ,కార్మిక,గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (జనం సాక్షి): మెదక్ జిల్లాను రాష్ట్రశీలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలనీ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంత్రి వివేక్ వెంకటస్వామి నీ సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో పుష్ప గుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి



వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాను రాష్ట్రశీలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలనీ, ప్రజాప్రభుత్వానికి మరింత మంచి పేరు తేవాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. తన శక్తి వంచనతో అహర్నిశలు పనిచేసి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెస్తామన్నారు.

## చేనేత కళాకారులకు సంత్ కబీర్ అవార్డులు

**మార్చి 23 వరకు దరఖాస్తులు చేసుకోవాలి : చేనేత ఏడి బాబు**

నారాయణపేట ఫిబ్రవరి 28(జనం సాక్షి): చేనేత వృత్తిలో నైపుణ్యం కలిగి ఉన్న చేనేత కళాకా రులకు న్యూ డిల్లీ జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమము క్రింది 2025 కు గాను సంత్ కబీర్ అవార్డులు, జాతీయ చేనేత అవార్డులు ఇవ్వటానికి నిర్ణయం తీసు కున్నట్లు చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు డి .బాబు ఒక ప్రకటనలో తెలిపారు.సంత్ కబీర్ అవార్డుకు అర్హతలు తెలుపుతూ గతములో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన చేనేత కళాకారులు (వీవింగ్ కేటగిరి) 31-12-2025 నాటికి 50 సంవత్సరాల వయస్సు కలిగి, చేనేత రంగంలో 20 సంవత్సరాల అనుభవము ఉండాలనీ తెలిపారు. జాతీయ చేనేత అవార్డుకు చేనేత కళాకారులు 31-12-2025 నాటికి 30 ఏళ్ల లోపు వయస్సు కలిగి, చేనేత రంగంలో 5 ఏళ్ల అనుభవము ఉండాలనీ, ఇతర రంగములోని కళాకారులు31-12-2025 నాటికి 30 ఏళ్ల వయస్సు కలిగి, చేనేత రంగంలో 0ఆదేళ్ల అనుభవము ఉండాలనీ తెలిపారు.ఆసక్తి గల చేనేత కార్మికులు వివింగ్, డిజైనింగ్ కేటగిరీ క్రింద షష.ఫ్టుఅస్రశీశీఎం.అఱఎ.ఱఅ అనే వెబ్ సైట్ లో మార్చి 23 లోగా దరఖాస్తు చేసుకొని, అట్టి దర్జాస్తును చేనేత సేవ కేంద్రం, హైదరాబాద్ కార్యాలయంలో సమాచారము ఇవ్వలని తెలిపారు.

## పూర్వపు కలెక్టర్ రాహుల్ రాజ్‌కు ఘనంగా వీడ్కోలు

పొందాడని జిల్లా అధికారులు అన్నారు. పూర్వపు కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇక్కడి ప్రజలతో తనకు విడదీయరాని బంధం ఏర్పడిందని, ఇక్కడి నుండి వెళ్లడం బాధాకరమైన హృదయంతో వెళ్తున్నట్లు తెలిపారు. తనకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ ను, వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంలో పూలు చల్లుతూ కలెక్టర్ కార్యాలయం నుంచి మెయిన్ గేటు వరకు తీసుకెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. ప్రజలు, ఉద్యోగులు, జిల్లా అధికార యంత్రాంగం అంతా పాల్గొన్నారు.

## ముదిరాజ్ మున్సిపల్ కౌన్సిలర్లను సన్మానం

మల్దకల్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి)జిల్లా కేంద్రంలోని ఫోటో,వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడుఎస్ఎస్ శేఖర్ ఫోటో స్టూడియో ఆఫీసులో శనివారం గద్వాల పట్టణం మున్సిపాలిటీలలో గెలుపొందిన కౌన్సిలర్లను
7వ వార్డు కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీష్,8వ వార్డు కౌన్సిలర్ వెంకటమ్మ,20వ వార్డు కౌన్సిలర్ నర్సింలు,22వ వార్డు కౌన్సిలర్ లలిత వంట భాస్కర్,23వ వార్డు కౌన్సిలర్ అనిత నర్సిములు,24వ వార్డు కౌన్సిలర్ గువ్వల్ గోపాల్,30వ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖరను పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి తోట జనార్ధన్,డాక్టర్ నరసింగరావు,జిల్లా యూత్ ప్రెసిడెంట్ పాండుముదిరాజ్, టౌన్ ప్రెసిడెంట్ వంట భాస్కరు,ప్రధాన కార్యదర్శి దాడవాయినర్సింలు, జిల్లా సలహాదారుడు నంబర్ నరసింహ, కేకే వెంకటన్న, టౌను ప్రధాన కార్యదర్శి డబ్బిలెట్టి నర్సింలు, సీఎం నర్సింలు,మద్దిలెట్టి,నర్సింలు, శ్రీనివాసులు,జమ్మన్న, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. సుంకులమ్మ గుడిలో ప్రత్యేక పూజలు ముదిరాజ్ కౌన్సిలర్లు చేశారు.



## ఆక్రమించిన ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల మైదానాన్ని కళాశాలకు అప్పగించాలి

**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు డిమాండ్**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ శ్రీపురం రోడ్ సమీపంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలకు చెందిన మైదాన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా ఆక్రమించడం వల్ల కళాశాల విద్యార్థులు క్రీడా కార్యకలాపాలకు తీవ్రంగా నష్టపోతున్నారు. కళాశాల స్థలంగా ఉన్న సర్వే నంబర్లు 65/1, 65/5, 65/6, 65/7 కలిపి ఐదు ఎకరాలు 11 గుంటల స్థలం కాగా, అందులో నాలుగు ఎకరాల వరకు ఇప్పటికే ఆక్రమించబడ్డాయని ఏబీవీపీ నేతలు తెలిపారు. ఆక్రమించిన మైదాన స్థలాన్ని తిరిగి కళాశాల అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో



ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి మల్లేష్ యాదవ్, శివ, రమేష్, జీవన్ ఏబీవీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగులకు ఘనంగా సన్మానం

**హాజరైన ఆర్టీసీ రీజనల్ డిప్యూటీ ఆర్ ఎం కవిత**

వనపర్తి బ్యూరో,ఫిబ్రవరి 28 జనంసాక్షి
ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం పాటుపడి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని టీ జి ఎస్ ఆర్ టి సి రీజినల్ డిప్యూటీ ఆర్ ఎం కవిత అన్నారు. వనపర్తి ఆర్టీసీ డిపోలో మెకానికల్, కండక్టర్, డ్రైవర్ విభాగాలలో నలుగురు ఉద్యోగులు రహీమ్, వివి మూర్తి, నీలయ్య,రాములు పదవీ విరమణ పొందిన సందర్భంగా శనివారం డిపో ఆవరణలో ఘనంగా సన్మానించారు. డిప్యూటీ ఆర్ఎం మాట్లాడుతూ దాదాపు మూడున్నర దశాబ్దాల పాటు ఆర్టీసీ సంస్థలో వివిధ హోదాలలో పనిచేసి సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఆర్టీసీని కన్నతల్లిలా భావించి తాము బతుకుతూ సంస్థను బతికిస్తూ నీతి నిజాయితీతో వృత్తి ధర్మాన్ని పాటించి కుటుంబాల అభివృద్ధి కోసం పాటుపడడం గర్వించదగ్గ విషయం అన్నారు. అనుభవజ్ఞులైన ఉద్యోగులు పదవి విరమణ పొందుతుండడం కొంత బాధాకరమని అన్నారు. కొత్త జనరేషన్ కు స్ఫూర్తినిచ్చేలా మరి కొంతకాలం చిత్తశుద్ధితో పనిచేసే ఇలాంటి ఉద్యోగులు ఉంటే బాగుండేదని అభిప్రాయపడుతూ ఏ ఉద్యోగి కైనా రిటైర్మెంట్ తప్పనిసరి అయినందున పదవి విరమణ తీసుకోక తప్పదు అన్నారు. వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించి నందు వల్లే ఎంతో మంది తోటి సహచరులు, మిత్రులు, బంధువుల ఆదరాభిమానాలు చూరగొన్నారని తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ వనపర్తి డిపోలో పనిచేసిన ఉద్యోగులు సంస్థ కోసం అహర్నిశలు శ్రమించి మంచి పేరు తెచ్చి పెట్టారని ప్రశంసించారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల సేవలను ఆయన కొనియాడారు.

**నిజాయితీకి మారుపేరుగా ఆర్టీసీ ఉద్యోగులు –టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్**

వనపర్తి ఆర్టీసీ డిపోలో నలుగురు ఆర్టీసీ ఉద్యోగులు పదవీ విరమణ పొందిన సందర్భంగా జరిగిన సన్మాన సభ కు హాజరైన టి యు డబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ లో పనిచేసే ఉద్యోగులు సిబ్బంది నీతి నిజాయితీకి మారుపేరని అన్నారు. క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని కొనసాగించడంతోపాటు వారి కుటుంబాలు భావి తరాలకు స్ఫూర్తిగా నిలు



స్తున్నారని కొనియాడారు. ఫలితంగానే ఆర్టీసీలో పనిచేసే ఉద్యోగుల పిల్లలు ఉన్నత చదువులలో రాణిస్తున్నారంటే ఆర్టీసీ లో అలవర్చుకున్న క్రమశిక్షణనే నని తెలిపారు. జర్నలిస్టులకు ఆర్టీసీకి మధ్య అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ డిపో మేనేజర్ ఉమా శంకర్, వనపర్తి డిపోకు చెందిన పలువురు యూనియన్ నాయకులు,పదవి విరమణ పొందిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్టీసీకి కంకణ భద్ధులై క్రమశిక్షణతో పనిచేసి కుటుంబాల అభ్యున్నతికి తోడ్పాటు అందించారని అన్నారు. తక్కువ పాటి జీతమైనా ఉన్నదాంట్లోనే సంతృప్తి పడుతూ కుటుంబాలను పోషించుకున్నారని తెలిపారు. పదవి రమణ అంతరం భావి జీవితం ఆనందమయంగా గడపాలని వారు ఆకాంక్షిస్తూ పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సిద్దిపేట పట్టణంలో జాగృతి నాయకుల సంబరాలు

సిద్దిపేట , ఫిబ్రవరి 28( జనం సాక్షి) : సిద్దిపేట పట్టణం లోని అంబేద్కర్ సర్కిల్ చౌరస్తా వద్ద కల్వకుంట్ల కవిత పై ఢిల్లీ లిక్కర్ స్కాం కేసును కోర్టు కొట్టివేయడంతో సిద్దిపేట పట్టణ జాగృతి సెక్రటరీ గ్యాదరి గిరి ఆధ్వర్యంలో జాగృతి నాయకులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో సిద్దిపేట జాగృతి పట్టణ సెక్రెటరీ గ్యాదరి గిరి మాట్లాడుతూ కల్వకుంట్ల కవితపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఏం చేయలేదని కల్వకుంట్ల కవిత ఎంతో నిజాయితీ, చిత్తశుద్ధితో జాగృతి కార్యక్ర మాలు నిర్వహిస్తోంది . త్వరలో కల్వకుంట్ల కవిత సిద్దిపేట నుండి కొత్త పార్టీ ప్రారంభించడం జరుగుతుందని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జాగృతి నాయకులు అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ జాగృతి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పన్నులు పెంచడం ఢిల్లీకి పంచడం కాంగ్రెస్ నైజం

బిఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం
సిద్దిపేట బ్యూరో( జనంసాక్షి)
పన్నులు పెంచడం, ప్రజలను దంచడం, ఢిల్లీకి పంచడం అన్న చందంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని బి.ఆర్.ఎస్ నాయకులు పాల సాయిరాం, కోల రమేష్ గౌడ్, ఇర్షాద్ హుస్సేన్ అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం కాకుండా గాంధీ కుటుంబ సంక్షేమ కోసం పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్ము అంతా ఢిల్లీకి జారవేస్తున్నారని మండిపడ్డారు. అది సరిపోక పోగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 10 ద్వారా అన్ని రకాల వాహనాలపై పన్నులు పెంచి ప్రజలపై మరింత పన్నుల భారం వేస్తోందన్నారు. ఈ వెహికిల్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ప్రజల పక్షంగా పోరాటం చేస్తామని తెలిపారు. అలాగే షాపుల్లో లేని యూరియా యాపుల్లో ఎలా ఉంటుందని..... రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యాప్లను తీసుకువస్తుందని దుయ్యబట్టారు. అధికారంలోకి రావడానికి సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చేంతవరకు టీఆర్ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గ్యార శ్రీనివాస్, సర్పంచ్ రమేష్, చాంద్ పాషా, చింటూ, ఇమ్రాన్,సాయి చరణ్ పలువురు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి సైన్స్ వెన్నుముక..



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28(జనం సాక్షి):నేటి తరం తోపాటు దేశఅభి వృద్ధికి సైన్స్ వెన్నుముక అని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ గోవిందరాజు అన్నారు. కృష్ణ గోకులం పాఠ శాలలో జాతీయ సైన్స్ దినో త్సవం సందర్భంగా చిన్నా రులు నిర్వహించిన సైన్స్ ఫెర్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చేర్మెన్ సుదర్శన్ రెడ్డి సైన్స్ అధికారి బాను ప్రకాష్ ,ఎం ఈ రాజేంద్రకు మార్ సూపరింటెండెంట్ నర్సింహా రెడ్డి సీనియర్ అసిస్టెంట్ ఉదయభాను మిడ్డె మిల్స్ జిల్లా అధికారి యాదయ్య శెట్టి,ప్రయివేట్ పాఠశాల ల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజేష్ పాఠశాల కరస్పాం డెంట్ డాక్టర్ ఉమాదేవి ప్రిన్సిపాల్ సాజీవ్ కృష్ణ వేణి రిషి స్కూల్ కరస్పాశీ డెంట్ సూరజ్ విద్యార్థులతల్లి దండ్రులు పాల్గొన్నారు.

**శ్రీ ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం**



కోహెడ 28: (జనంసాక్షి): మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం విద్యార్థులు తయారుచేసిన పలు నమూనాలను ప్రదర్శించారు. ప్రిన్సిపల్ శైలజ, కరస్పాండెంట్ అంజయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**ఐజ మున్సిపాలిటీ పరిధిలోని అక్షర ఉన్నత పాఠశాలలో**



ఘనంగా సైన్స్ డే,స్వపరిపాలన దినోత్సవం వేడుకలను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ యు.మహేందర్ ఆధ్వర్యంలో, విద్యార్థులు ఉపాధ్యాయ



పాత్రలను పోషించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. అనంతరం సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన పరికరాలను ప్రిన్సిపల్ పరిశీలించారు.

**జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ**

మునిపల్లి,పిబ్రవరి 28 (జనం సాక్షి) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని కాకతీయ పాఠశాల నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో మునిపల్లి మండలం



విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలో ని మొదటి బహుమతి సాధించిన తాటిపల్లి యునైటెడ్ పాఠశాల బుదేరా ఎస్ వి ఆర్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో మొదటి బహుమతి గెలుచుకున్నారు.

**పీఎంశ్రీ జెడ్పిహెచ్ఎస్ జక్లేర్ పాఠశాలలో**




మక్తల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) పీఎంశ్రీ జెడ్పిహెచ్ఎస్ జక్లేర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వేడుకలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లోని అత్యాధునిక పరికరాలను ప్రదర్శించడంతో పాటు, పలు ఆసక్తికరమైన సైన్స్ ప్రయోగాలను చేసి చూపారు. 'సైన్స్ రంగోలి' కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వి. శివశంకర్ మాట్లాడారు.

**ప్రభుత్వ పాఠశాలలో..**



రేవల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) గోపాల్ పేట్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ ఉపాధ్యాయులు వీరమని, చెన్నపద్మ, షబానా, సునీత, ప్రవీణ పాల్గొన్నారు.

**ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం**
**ప్రారంభించిన ఆర్డీవో సుబ్రహ్మణ్యం**



పెబ్బేరు ఫిబ్రవరి 28 (జనం సాక్షి) పెబ్బేరు మాస్టర్ మైండ్స్ స్కూల్ నందు శబ్ద శాస్త్రం నుంచి కాంతి శాస్త్రం వైపు పయనించి రామన్ ఎఫెక్ట్ను కనుగొన్న భారతరత్న సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను వనపర్తి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం పాఠశాల కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి ప్రారంభించారు. ఈ వేడుకలలో పాఠశాల విద్యార్థులందరూ పాల్గొని రకరకాల వైజ్ఞానిక ప్రదర్శనలను సిద్ధం చేసి ఆహుతుల ఎదుట ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ ఈ రంగారెడ్డి గారు,భరత్ రెడ్డిస్ సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎం.డీ. భరత్ కుమార్ రెడ్డి ఐతీ సాయి శ్రీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతరం చేశారు.

**జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..**
**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్**

.నారాయణఖేడ్: ఫిబ్రవరి 28 (జనం సాక్షి) నారాయణాఖేడ్ మున్సిపల్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మన్మథ కిశోర్



ప్రోత్సాహంతో విద్యార్థులు వివిధ శాస్త్రీయ ప్రయోగాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ హాజరై విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలు, ప్రయోగాలను స్వయంగా వీక్షించి అభినందించారు. ఉపాధ్యాయులు యాదగిరి, ధన్సింగ్, రాజశేఖర్,చంద్రశేఖర్ రాజయ్య,మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, పిఎసిఎస్ చైర్మన్ మారుతీ రెడ్డి, చామకురా పాండు, జగదీష్ పాల్గొన్నారు.

**పాలెం డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం**





నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా జబిజినపల్లి మండల పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో గత వారం రోజులుగా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను వారోత్సవాల కన్వీనర్ శివ దొడ్ల, కో. కన్వీనర్ వెంకటేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. అతిధులకు శాలువాలు పూల బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. సుష్మ, డా.నాగరాజు, డా. రాధా కుమారి, డా. స్వప్న, నాగలింగం, ప్రవళిత, మనోజ్ కుమార్, యాదగిరి, ప్రకాష్ బాబు, రాములు, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

**పరిశీలననే శాస్త్రవేత్తలను చేస్తుంది: ఎంఈఓ**



మల్దకల్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి)స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ జి సురేష్ విద్యార్థులకు విజ్ఞానంపై అవగాహన కల్పించారు.

**బ్రైట్ స్టార్ స్కూల్‌లో**

ఐజ జనం సాక్షి : అలంపూర్ తాలూకా అయిజ మున్సిపాలిటీ బ్రైట్ స్టార్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ డే దినోత్సవం వేడుకలు హెచ్ఎం దివ్య జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను కరెస్పాండెంట్ ఎస్తేర్, హెచ్ యం, దివ్యజ్యోతి అన్నారు. పాఠశాల, ఉపాధ్యాయ, బృందం తదితరులు పాల్గొన్నారు.







ఘనంగా సైన్స్ దినోత్సవం



తెలకపల్లి, ఫిబ్రవరి 28, (జనం సాక్షి): మండల కేంద్రంలోని మరియు పరిసర గ్రామాలలోనీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త సివి రామన్ జన్మదిన పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులు వివిధ పకరాలతో తయారుచేసిన వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమంగా తయారుచేసిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

**పరీక్ష సామాగ్రి అందజేత ..**

పాపన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : పొడ్చన్ పల్లి ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. 2003 – 04 లో చదివిన పూర్వ విద్యార్థులు సంతోష్ రెడ్డి, దుర్గారెడ్డి,వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పదవ,వివిధ తరగతికి చెందిన సుమారు 160 మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ లు,ప్యాడ్లు,పెన్సిళ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాల న్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యాయులు మాధవ రెడ్డి,గ్రామ సర్పంచ్ వెంకయ్య,నాయకులు రజనీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.





## గృహప్రవేశంలో మున్సిపల్ చైర్ పర్సన్

జడ్చర్ల, ఫిబ్రవరి 28 (జనంసాక్షి): మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు శంకరయ్య పల్లి తండాలో శనివారం నిర్వహించిన నేనావత్ కిషన్, లక్ష్మి నాయక్ దంపతుల నూతన ఇందిరమ్మ గృహప్రవేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు చైతన్య చౌహన్, కుమ్మరి రాజు, వార్డ్ ఆఫీసర్ జగన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపాల్ నాయక్, కమలం, శేఖర్, నాయకులు కోనేటి నరసింహులు, దినేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ .. నివేదిక సరికాదు

**తపస్ మెదక్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు**



పాపన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : ఉపాధ్యాయుల విధుల గౌరవాన్ని ప్రభుత్వానికి తగ్గించి చూపే విధానం సరికాదని తపస్ మెదక్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు విమర్శించారు. గురువారం తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ ప్రభుత్వ ఉపాధ్యాయుల వేతనాల అంశం రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యా అంశాల పరిధిని దాటి ఆర్థిక అంశాలపై నివేదిక సమర్పించడం పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండిపడ్డారు. వివిధ దశల వారీగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధిస్తే ఉపాధ్యాయ ఉద్యోగాలు వచ్చాయన్నారు.

# బుజ్రాన్‌పల్లిలో నూతన ముదిరాజు సంఘం

**ఏకగ్రీవంగా కమిటీ ఎన్నిక**

పెద్ద శంకరంపేట ఫిబ్రవరి28:( జనం న్యూస్ )

పెద్ద శంకరంపేట మండలం: మండల పరిధిలోని బుజ్రాన్‌పల్లి గ్రామంలో నూతన ముదిరాజు సంఘాన్ని శనివారం ఘనంగా ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. సంఘ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం.

సంఘ అధ్యక్షుడిగా మంద్రు నాగభూషణం, ఉపాధ్యక్షుడిగా నీరుడి విఠల్, కార్యదర్శిగా రాకంచెర్ల మల్లేశం ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా సాదు లక్ష్మణ్, పందికొండ గోపాల్, పందికొండ అంజయ్య, రాకంచెర్ల విఠల్, ముస్కూరి విట్టల్, మంద్రు గణేష్, సత్కాన్‌పల్లి చంద్రమోహన్, మంద్రు సాయిలు, నీరుడి రమేష్, నీరుడి శంకరయ్య, నీరుడి తుకారాంలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంఘ నాయకులు సమాజ ఐక్యతను బలోపేతం చేయడం, యువతకు మార్గదర్శకత్వం అందించడం, విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేయడం వంటి అంశాలపై కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. గ్రామంలోని ముదిరాజు కుటుంబాల అభివృద్ధి కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. నూతన కమిటీకి గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం ఏర్పాటు గ్రామంలో సామాజిక ఐక్యతకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



# వచ్చే విద్యా సంవత్సరం నుండి డిజిటల్ సదుపాయాల విస్తరణకు ప్రణాళికలు

**2వ అకాడమిక్ కౌన్సిల్ సమావేశం**

**ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు**

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28(జనంసాక్షి):

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన 2వ అకాడమిక్ కౌన్సిల్ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల అభివృద్ధి దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాములు తెలిపారు. ఈ సమావేశానికి పాలమూరు యూనివర్సిటీ నామినీగా భౌతిక శాస్త్ర విభాగం డీన్ ప్రొఫెసర్ ఎం. జైపాల్ రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా, ప్రొఫెసర్ చెన్నప్ప కామర్స్ డీన్ ఉస్మానియా యూనివర్సిటీ, ప్రొఫెసర్ గోన నాయక్ ఆర్ట్స్ డీన్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ వారు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఇతర అతిథులుగా ఎంవిఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. పద్మావతి, పెబ్బేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. వెంకట ప్రసాద్, అల్యూమినీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోహన్ బాబు, యూనివర్సిటీ అకాడమిక్ డీన్లు, సబ్జెక్టు నిపుణులు, వివిధ ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అల్యూమినీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో సమావేశంలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ క్యాలెండర్ రూపకల్పన, సిలబస్ అభివృద్ధి, ప్రశ్నపత్రాల రూపకల్పన విధానం, పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానం, మాడరేషన్, డిటెండ్ నిబంధనలు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ప్రొఫెసర్ చెన్నప్ప, ప్రొఫెసర్ గోనా నాయక్ విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధనాభివృద్ధి, నూతన కోర్సుల ప్రవేశపెట్టడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై విలువైన సూచనలు చేశారు. స్వయంప్రతిపత్తి సంస్థగా కళాశాల మరింత అకాడమిక్ ప్రాముఖ్యత సాధించాలంటే నాణ్యమైన బోధన, పారదర్శక మూల్యాంకన



విధానం కీలకమని వారు సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాములు మాట్లాడుతూ, రాబోయే విద్యా సంవత్సరంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టేందుకు కమిషనరేట్‌కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అల్యూమినీ అసోసియేషన్ సహకారంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ సదుపాయాల విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశం ద్వారా కళాశాల విద్యా పరిపాలనలో సమగ్ర మార్పులకు శ్రీకారం చుట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.



## వనపర్తిలో "హెల్త్ మిషన్-100" ప్రారంభం

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 28 జనంసాక్షి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా మార్చి 2 నుండి జూన్ 9, 2026 వరకు 100 రోజుల పాటు "హెల్త్ మిషన్-100 పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి ప్రకటించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ 100 రోజుల లక్ష్యాలను విజయవంతం చేయాలి" అని డాక్టర్ సాయినాథ్ రెడ్డి అధికారులను ఆదేశి ంచారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పరిమళ, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నజట్రం ఉప విద్యుత్ కేంద్రం లో విద్యుత్

నారాయణపేట పిబ్రవరి 28(జనం సాక్షి): నారాయణపేట మండలం చిన్న జట్రం ఉపవిద్యుత్తు కేంద్రంలో ఆదివారం 33/11 కె.వి ఉప విద్యుత్ కేంద్రం లో మరమ్మతు పనులలో భాగంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని రూరల్ ఏఈ సాయినాథ్ రెడ్డి ఓం ప్రకటనలో తెలిపారు. చిన్న జట్రం ఉప విద్యుత్ కేంద్రం పరిధిలోని అంతారం, అయ్యా వారి పల్లి , లక్ష్మీపూర్ , బోయిన్ పల్లి , స్వాముల వారి తాండా , రైతులు మరియు విద్యుత్ వినియోగం దారులు అంతరాయానికి సహకరించాలని రూరల్ ఏఈ సాయినాథ్ రెడ్డి కోరారు .

# బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సన్మానం

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 28 : చేర్యాల మండల బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మీస పార్వతి ఆధ్వర్యంలో చేర్యాల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జీ. అపూర్వ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో మహిళ నాయకురాలు వీరమణి, జయలక్ష్మి,సూర్య, మనెమ్మ పాల్గొన్నారు.



## ఎంపి మతిభ్రమించి మాట్లాడుతుండు : బిఆర్ఎస్



వెల్దండ ఫిబ్రవరి 28 ( జనంసాక్షి ) : కుమ్మెర జాతరలో రజక కులానికి చెందిన రెండు నెలల పాప మృతి చెందిన విషయంపై నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లురవి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిలి నిరంజన్, ముక్తాల శేఖర్ ముదిరాజ్, పోలే అశోక్ లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ దళిత వర్గాలకు చెందిన డాక్టర్ మల్లు రవి బాధిత కుటుంబానికి అండగా ఉండాల్సింది పోయి, అగ్రకులా నాయకులకు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసమని, అగ్ర కుల నాయకులు దాడిలో పాప మృతి చెందేతె ఆ మృతి పై వారికీ వత్తాసుగా మాట్లాడడం దళిత బహుజనులు సహించరని,ఇప్పటికైనా తప్పు చేసినవారికి ఎంతటి వారైనా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని బిఆర్ఎస్ శ్రేణులు కోరారు. ఈ కార్యక్రమంలో జంగిలి ప్రసాద్, కొమ్ము నాగయ్య, అరుణ్ కుమార్ లతో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## సర్టిఫికెట్‌తో బ్యాంకు రుణాలకు మార్గం

– సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్

వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 28 జనంసాక్షి

వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేసే అరుదైన అవకాశాన్ని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటి) కల్పిస్తోంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలో పలు ఉచిత శిక్షణా కోర్సులు త్వరలో ప్రారంభం కానున్నట్లు సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన అభ్యర్థులు ఈ కోర్సులకు అర్హులని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వనపర్తి జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ( ఆర్ సెటి) కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9885940945, 8522088978 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో ఆర్థికంగా స్థిరపడాలని డైరెక్టర్ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.



# నాయనపల్లి మైసమ్మ జాతరపై పోలీసులు అలర్ట్

## నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం నాయనపల్లి మైసమ్మ జాతర సందర్భంగా పోలీసుల అలర్ట్



**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఆదివారం జాతర నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు. జిల్లా డిఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు, పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ పోలీసులు మోహరింపు అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు, ఇటీవల కుమ్మెర మల్లన్న జాతర ఘటన నేపథ్యంతో అప్రమత్తమైన పోలీస్ శాఖ, నాయనపల్లి జాతర ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు చర్యలు, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షణ, సీసీ ఫుటేజ్ ఆధారంగా నేరాల నియంత్రణ, రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారాలపై ఇంటెలిజెన్స్ విభాగం దృష్టి రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకు అలర్ట్ సూచనలు వివిధ ప్రాంతాల్లో ఇంటెలిజెన్స్ బృందాల పర్యటనలు, సమాచారం సేకరణ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు సమాచారం.




# ఆరోగ్య కేంద్రాల్లో టిబి రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ

**మల్దకల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** సమాజ ఆరోగ్యాభివృద్ధి టిబి నిర్మూలనకు తమ కట్టుబాటును కొనసాగిస్తూ, ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్య భారత్ సంస్థ ద్వారా శనివారంమల్దకల్, గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నమోదిత టిబి రోగులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు.టిబి చికిత్సలో ఉన్న రోగుల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడం,రోగనిరోధక శక్తిని పెంపొందించడం పూర్తి చికిత్సను విజయవంతంగా పూర్తిచేయడానికి అవసరమైన పోషకాహారాన్ని అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.పంపిణీ చేసిన పోషకాహార కిట్‌లోపల్లీలు, పప్పులు, నూనె బెల్లంపోషకాహార పదార్థాలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో టిబి రోగులకునియమితంగా మందులు వాడుకోవడం యొక్క ప్రాముఖ్యత సమతుల్య ఆహారం తీసుకోవాల్సిన అవసరంపరిశుభ్రత ఆరోగ్య జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పవన్ రెడ్డి,మెడికల్ ఆఫీసర్ స్వరూప రాణి,మెడికల్ ఆఫీసర్ సూర్య ప్రకాష్ భవిష్య భారత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విష్ణు ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**నర్సాపూర్ (జనంసాక్షి) :** నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రముఖ భౌతిక శాస్త్ర వేత్త చంద్రశేఖర వేంకట రామన్ ' రామన్ ఎఫెక్ట్ ను' కనిపెట్టి పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన దినం శనివారం దేశ వ్యాప్తంగా విజ్ఞాన దినోత్సవం జరుపుకుంటారు. అందులో భాగంగానే విష్ణు ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలను సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో చేసి విద్యార్థులు ప్రదర్శించారు. ముందుగా సైన్స్ పట్ల అవగాహన కలిగించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, పాటలు, ఉపన్యాసాలు మొ,, కార్యక్రమాలు విద్యార్థుల చేత నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి, ఉప ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రసంగించారు. సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కాంతి హైస్కూల్‌లో ఘనంగా సైన్స్ డే



**ఆర్మూర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్ లోని కాంతి హై స్కూల్ లో సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. సి.వి.రామన్ నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాలైన సైన్స్ ప్రాజెక్ట్స్ ను తయారు చేసి వాటిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు, ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగంలో ఏర్పడుతున్నటువంటి మార్పులకు అనుగుణంగా నూతన ఆవిష్కారానికి తోడ్పడే విధంగా మా విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రతి సంవత్సరం సైన్స్ డే ను నిర్వహిస్తామని తెలిపారు.కాంతి హై స్కూల్ డైరెక్టర్ వేల్పూర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలకు బీజం స్కూల్ స్థాయి నుండి మొదలవుతుందని మా విద్యార్థిని, విద్యార్థులను ఈ వైజ్ఞానిక పోటీ ప్రపంచంలో వారికంటూ ఒక స్థాయిని ఏర్పరచుకునే విధంగా పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తూ ఉంటామని తెలిపారు.విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో తమ సైన్స్ ప్రాజెక్ట్స్ ప్రదర్శిస్తూ వాటిని వివరించడం,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

# అమరచింత పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కండి

## మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి



**అమరచింత (జనంసాక్షి) :** శనివారం పట్టణంలోని మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్ రెడ్డి స్వగృహంలో అమరచింత మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికైన జింక సువర్ణ రవి యాదవ్, వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్ రెడ్డికి పూల మొక్కను అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. అమరచింత అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. అమరచింత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సాగాలని, అప్పుడు ప్రగతి పరుగులు పెడుతుందని సూచించారు. అభివృద్ధి పథంలో అందరికంటే ముందుండాలని నూతనంగా ఎంపికైన చైర్మన్ జింక సువర్ణ రవి యాదవ్‌కు, వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్‌కు సూచించారు. అనంతరం పట్టణ అభివృద్ధి కోసం ఎప్పుడు మీ వెంట ఉంటానని అన్నారు. ఇటీవల ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్, సత్య రెడ్డి, పోతు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రహణం వీడింది.. న్యాయం గెలిచింది

## తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి ఇరిగిజ్జ మురళీ కృష్ణ వ్యాఖ్యలు

**రామచంద్రపురం,ఫిబ్రవరి 28(జనంసాక్షి)**



న్యాయవ్యవస్థపై కల్వకుంట్ల కవిత పెట్టుకున్న అచంచల నమ్మకం సార్థకమైందని, గ్రహణం వీడి చివరకు న్యాయమే గెలిచిందని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి ఇరిగిజ్జ మురళీ కృష్ణ పేర్కొన్నారు. కవితకు క్లీన్ చిట్ లభించిన సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మురళీ కృష్ణ మాట్లాడుతూ, కవిత మాటలను ఉటంకిస్తూ, "నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీనివల్ల నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు తీవ్ర మానసిక క్షోభ అనుభవించాల్సి వచ్చింది" అని పేర్కొన్నారు. విపక్షాలను వేధించేందుకే కేంద్ర దర్యాప్తు సంస్థలను అస్త్రాలుగా ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన విమర్శించారు. కోర్టు తీర్పు రాకముందే కొందరు చేసిన అనుచిత వ్యాఖ్యలు వారి రాజకీయ సంస్కారాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. దేశ న్యాయవ్యవస్థ మరోసారి తన స్వతంత్రతను, నిబద్ధతను చాటుకుందని, నిజం చివరకు వెలుగులోకి వస్తుందని ఈ పరిణామం స్పష్టం చేసిందన్నారు.

అన్ని ఆటంకాలను అధిగమించి మరింత ధైర్యంతో బయటకు వచ్చిన కవిత ఇకపై రెట్టించిన ఉత్సాహంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు, శ్రేయోభిలాషికి, తెలంగాణ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కవిత రాకతో తెలంగాణ జాగృతి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.